తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 10+4 వెల: 6.50

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి
గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం
రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
హైదరాబాద్ - సోమాజిగూడ • దిల్‌సుఖ్‌నగర్ • కూకట్‌పల్లి • చందానగర్
సుచిత్రా సర్కిల్ • సికింద్రాబాద్ • నిజామాబాద్ • ఖమ్మం
వరంగల్ • మిర్యాలగూడ

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్




మరెక్కడ ఊహించలేనంత తక్కువ తరుగు!
Bracelets
V.A.
3%
8%
8%
8%
8%
8%
10%
11%
V.A.
9%
9.5%
10%
12%
14%
Oddiyanam
Haaram
10%
7%
8%
8%
8.5%
Bangles
9%
9%
9%
9%
11%
11%
12%
11%
9%
Bangles
Ring
Haaram
Jhumkas
Necklace
Drops
5.5%
5.5%
8%
8%
Blackbeads
10%
10%
10%
12%
12%
12%
Jhumkas
Haaram
Jhumkas
Haaram
12%
12%
Pendants
8%
11%
ఇండియాలోనే
అతి తక్కువ ధరకు
వజ్రాభరణాలు
రూ. 54000 / క్యారెట్
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | E-F కలర్‌గ్రేడ్ & VVS క్లారిటి | ఎక్స్ఛేంజ్ పాలసి
తరుగు V.A.
10%
ఇలాంటి వందలాది
బ్లాక్ బీడ్స్ డిజైన్లు, కేవలం
10% తరుగుకే మా వద్ద
లభిస్తాయి.
Lalithaa
www.lalithaajewellery.com
PLEASE WATCH MY VIDEOS
@M.KIRANKUMAR_TELUGU
MY PERSONAL INSTAGRAM PAGE
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి • గాజువాక • శ్రీకాకుళం
భీమవరం • అమలాపురం • రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
కాకినాడ • అనంతపురం
లక్షలాది డిజైన్లు! | 100% HUID
Customer Care: 90 99 999 916
VIRAL VIDEO
2.5+M
VIEWS

సాహిత్య
గతి గ్రంథాలు పై బెలెన్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 10+4 వెల: 6.50


మరో ఐదు రోజులు వర్షసూచన
7లో

అసెంబ్లీలో ఎఐ ఆధారిత హాజరు నమోదు

## ఎస్కేయులో అక్రమాలపై విచారణ కమిటీ



అసెంబ్లీలో మంత్రి లోకేష్ వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్కేయులో అక్రమాలపై విచారణ కమిటీ వేశామని మంత్రి లోకేష్ వెల్లడించారు. శుక్రవారం ఎపి శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ప్రశ్నించారు. 2019 24 మధ్య యూనివర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారని మండిపడ్డారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ బెదిరించేవారని తెలిపారు. రోస్టర్ విధానం పాటించకుండా 25పోస్టులు భర్తీ చేశారని తెలియజేశారు.గతంలో కుసుమ కుమారి హయాంలో అక్రమ నియామకాలు చేశారని ఆరోపించారు. రిజర్వేషన్లు పాటించని కారణంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సమర్థులకు వీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కోరారు. ఎస్కేయులో నియామకాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడిపోయిన ప్రమాణాలు పెంచటం కోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఎమ్మెల్యే ప్రశ్నించారు.

అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఎస్కేయులో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చాయని దీనిపై విచారణ కమిటీ వేశామని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్కేయులో నిన్న ఓ విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని, కానీ దాన్ని రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో తరగతులకు ఆటంకం కలిగించటం సరికాదన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నత విద్యను బాగు చేసుకోవాలనదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలో టాప్ 100లో తీర్చి దిద్దాలనేది సీఎం >>7

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం


గత 15 నెలల్లో 4,71,574 మందికి ఉపాధికల్పన

మెగా డిఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు

ఏడాదిలో గత ప్రభుత్వం కంటే మూడురెట్లు అదనంగా పెట్టుబడులు

6 బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్

అసెంబ్లీలోన సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి మొత్తంగా ఈ ఉద్యోగాలు కల్పించామని, 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో ఏడాదిన్నర తమ ప్రభుత్వ పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు,డెవలప్మెంట్ జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హోం ద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మొత్తంగా ప్రైవేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పిన చంద్రబాబు. ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎంఎస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో మొత్తం 3.48 లక్షల కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను కూడా పూర్తిగా ఆన్ లైన్లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ, ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో కార్లు ఉత్పత్తి చేస్తోంది. 2014 19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది. ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా టీడీపీ హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలు ఏపీకి వస్తే వాటిని వేధించి పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు. జాకీ సంస్థను కూడా రాష్ట్రం నుంచి తరిమేశారు. 201924 మధ్య పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాతావరణం లేకుండా పోయింది. పీపీఏలు రద్దు చేశారు. గత ప్రభుత్వ వైఖరి దేశ ప్రతిష్ట దెబ్బతింది. ఇదే విషయాన్ని నాడు కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది.పీపీఏల రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కేంద్రం చెప్పినా నాటి పాలకులు >>7

## ట్రంప్ మరో సుంకాల బాంబు!

# ఔషధాలపై 100శాతం టారిఫ్

అక్టోబరు 1 నుంచి అమలులోకి

భారత్ ఫార్మా రంగంపై దెబ్బ



**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. వ్యాపారులు తొలుత విధించిన సుంకాలకు అలవాటు పడతున్న క్రమంలోనే ట్రంప్ కొత్త సుంకాలతో అలజడి సృష్టిస్తున్నారు. అక్టోబర్ 1నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే అన్ని బ్రాండెడ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాలపై 100 శాతం టారిఫ్ విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. ట్రంప్ నిర్ణయం భారతీయ కంపెనీలపై తీవ్రమైన ప్రభావం చూపనుంది. అయితే అమెరికాలో తయారీ యూనిట్ల నిర్మాణం చేపట్టిన కంపెనీలకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. అదేవిధంగా అప్‌హోల్స్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' వేదికగా పేర్కొన్నారు.

జాతీయ భద్రతతో పాటు ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.



తీవ్ర అల్పపీడనంపై

## అప్రమత్తం

హోం మంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడి అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఎటువంటి అత్యవసర పరిస్థితులపైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి సిద్దంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. >>7

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి వర్ణనాతీతం

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ఆంధ్రరత్న భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

మెడలో ఉల్లిపాయల దండతో రైతులకు న్యాయం చేయాలని డిమాండ్



ట్రాక్టర్‌పై అసెంబ్లీలో చంద్రబాబును కలిసేందుకు మెడలో ఉల్లి దండతో బయలుదేరిన షర్మిల

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ఇబ్బందులు ఈ కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు, రైతుల సమస్యలు,ఉల్లిధరలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ట్రాక్టర్‌లో ఉల్లిపాయల దండలు ధరించి బయలు షర్మిల బయలు దేరారు. అయితే ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ముఖ్యమంత్రిని కలిసేందుకు అవకాశం ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని షర్మిల స్పష్టం చేసారు. ఆంధ్రరత్న భవనం వద్ద షర్మిల బైఠాయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడలో ఉల్లిపాయల దండతో రైతులను న్యాయం చేయాలని డిమాండ్.రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లేక ప్రాణాలు తీసుకుంటున్నారు.రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు, యూరియా వాడితే క్యాన్సర్ వస్తే మరి మీరు పోసే లిక్కర్‌తో క్యాన్సర్ రాదా వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్రలో రైతు రారాజు, కాంగ్రెస్ హయంలో వ్యవసాయం సువర్ణయుగంగా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ మీద చేసారన్నారు.రూ. 12 వందల కోట్లు బకాయిలు మాఫీ చేశారు. రైతులకు రుణమాఫీ చేశారు. రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయానికి సాయం లేదన్నారు. అన్ని సబ్సిడి పథకాలు ఎత్తివేశారన్నారు.చంద్రబాబు పాలనలో రైతు మరణాల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందన్నారు. రైతుకి రాష్ట్రంలో బరోసా లేదన్నారు. పండిన పంటకు గిట్టుబాటు లేదన్నారు.సీఎం చంద్రబాబు రైతులను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. రైతును రాజు అన్నారు. రైతును సుభిక్షంగా చూసుకుంటాం అన్నారు. మద్దతు ధర లేకపోతే గిట్టుబాటు ధర కల్పిస్తాం అంటారు. చెప్పిన మాటలకు చంద్రబాబు చేతలకు సంబంధం లేదని షర్మిల విమర్శించారు. ధరలేక రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. టమాటా ధర రెండు రూపాయలా?,ఉల్లికి ధర క్వింటాలు 50రూపాయలు ఇస్తారా? రాష్ట్రంలో ఏ పంటకు >>7


జిఎస్టీ సంస్కరణలతో

## రూ.8వేల కోట్ల లబ్ధి

ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్త ప్రతినిధి:** నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి చేకూరిందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా >>7



తిరుమల కల్తీనెయ్యి కేసు

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,సెప్టెంబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రంగంలో సంస్కరణలు తీసుకుని వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శుక్రవారం చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా >>7

## నాలా చట్టం రద్దు

ఏడు బిల్లులకు కౌన్సిల్ ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని,భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలిపారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్థి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అందుకే చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని సభకు వివరించారు.శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, >>7

# హైకోర్టు ఆదేశాలపై త్రిసభ్య ధర్మాసనం స్టే

సిట్ దర్యాప్తు ఏమైందని ప్రశ్న

**తిరుమల,సెప్టెంబరు26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ పిఎ చిన్నప్పకు శుక్రవారం సుప్రీంకోర్టు త్రిసభ్యధర్మాసనం నోటీసులు జారీచేసింది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఊరట లభించలేదు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సిబిఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఏపి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై త్రిసభ్యధర్మాసనం స్టే ఇచ్చింది. ఈ కేసులో సిట్ దర్యాప్తు ఏమైందనే కోణంలో ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తిరుమల లడ్డూ దర్యాప్తు కేసులో సిట్ వేరొక అధికారికి అధికారాలు బదలాయించడం సరికాదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితులుగా ఉన్న పోమిల్‌జైన్, విపిన్‌జైన్,అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలకు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అయితే తాజాగా సుప్రీం త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీచేయడం సంచలనంగా మారింది. మరీ రానున్నరోజుల్లో దేవదేవునికి మోసం చేసిన వారి పరిస్థితి ఏమిటనేది తేలిపోనుంది.

**ఇప్పటికే ఆధారాలు సమర్పించిన సిట్ :** భక్తులు పవిత్రంగా భావించే లడ్డూ >>7


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజాప్రయోజన ప్రకటన
fssai
ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం
Eat Right India

బెల్లం తయారీలో హైడ్రోస్‌ను అధిక మోతాదులో వాడే వారికి చట్టపరమైన హెచ్చరిక

కమర్షియల్‌గా కృత్రిమ రంగులతో బెల్లం తయారుచేసే వారిలో కొందరు బెల్లం బంగారం రంగు రావడానికి హైడ్రోస్, రంగులను అధిక మోతాదులో వాడుతున్నారు. కొంతమంది బెల్లం తయారీలో పంచదారను కలిపి తయారు చేస్తున్నారు.
ఇలా చేయడం చట్టరీత్యా నేరం




నియమాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసిన వారికి ఆహార పరిరక్షణ, ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 59 ప్రకారం మూడేళ్ళ వరకు కఠిన కారాగార శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధిస్తారు. యావత్తు బెల్లం తయారీదారులు, రైతులు, కమీషన్ ఏజెంట్‌లు, అమ్మకందారులు, నిల్వదారులు, రవాణాదారులు అంతా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్‌లు పొందాలి. లేని పక్షంలో ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 63 ప్రకారం రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తారు

సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి
సంచాలకులు 08645 241 0295
జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 94403 79755

జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వార్త


చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

-జి.ముర్రే

# స్వదేశీ ఉద్యమ సంకేతం!

స్వాతంత్ర్యోద్యమ సమరంలో విదేశీ వస్త్రల బహిష్కరణకు ఉద్యమకారులు ఎంతగా ఉత్సాహంలో నడుంకట్టారో,ఇప్పుడు విదేశీ తయారీ వస్తువులను మించి స్వదేశీ తయారీని ఆహ్వానించాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్రమోడీ పదేపదే నొక్కి చెబుతున్నారు.అప్పటిలోలా బహిష్కరణ వంటి ఘాటైన పదాలను కాకుండా మన ఉత్పత్తులే మనకు శ్రీరామరక్ష అనే ధోరణిలో తన స్వీయ అభిప్రాయాన్ని భారతీయులకు నచ్చచెబుతున్నట్లుగా ప్రస్తావిస్తున్నారు. ఈపరిస్థితి భారత దేశానికి ఎందుకు అవసరమయ్యిందో అందరికీ తెలిసిందే. విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకుంటున్న వస్తువుల విషయంలో అమెరికా భిన్న వైఖరి అవలంబిస్తూ విద్వేష భావాలను వెళ్లగక్కుతున్న పరిస్థితులే అందుకు కారణం. నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి భారతీయులకు అనేక సందర్భాల్లో, వివిధ విషయాల్లో ఎలా ఉండాలో చెబుతూనే ఉన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛభారత్ వంటి అనేక నిర్మాణాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం కింద చిప్‌ల నుంచి షిప్‌ల వరకు మనమే రూపకల్పన చేసుకోవాలని ప్రధాని భారతీయులను ప్రోత్సహిస్తున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దాదిగా తొలినాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విధానాలను సైతం ప్రస్తుత కాలమాన పరిస్థితులకుఅనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేలా నిర్ణయించినట్లు ప్రధాని ఇటీవల సమావేశాల్లో చెప్తున్నారు. ఢిల్లీ గ్రేటర్ నోయిడాలో ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభ సభలో మాట్లాడుతూ ప్రధాని ఇటీవల తలెత్తిన పరిస్థితుల రీత్యా స్వదేశీ తయారీపై బాగా దృష్టి సారించాల్సిన పరిస్థితులను వివరించారు. భారత సైనిక వ్యవస్థ దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని ఇతర దేశాల ఆయుధ బేహరులపై ఆధారపడరాదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఉత్తరప్రదేశ్‌లో కేవలం రక్షణఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌నే ఏర్పాటు చేస్తున్నట్లు, రష్యా భాగస్వామ్యంలో యుపిలోనే ఏకె 203 రైఫిళ్లనుతయారు చేస్తున్నట్లు వివరించారు. దేశంలో 55 శాతం మొబైల్ ఫోన్లను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు వెల్లడించారు. మొబైళ్ల తయారీలో భారతదేశం ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉండడం గర్వకారణమని ప్రధాని వివరిస్తున్నారు. కొత్తగా తెచ్చిన జిఎస్టీ సంస్కరణలతో స్వదేశీ వస్తువులకు, ఆటోమేటిక్, రవాణా వాహనాలపై సైతం పన్నులు తగ్గినందున ఇక్కడ సమకూర్చుకునేందుకు భారతీయులు ముందుకొస్తున్నారన్నారు. భారత్ స్వయం సమృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకత ఉందని, ఇతర దేశాలపై ఆధారపడడం తగదని, దానిని తగ్గించుకోవాలని చూస్తోందన్నది ప్రభుత్వ సంకల్పం.అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వాచాలత,సుంకాల వడ్డింపు తర్వాత భారత్ మరింత దృఢనిశ్చయంతోఉంది.బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి ఇప్పుడు భారత్‌పెట్టింది పేరు.సొంత అణ్వాయుధాలతో పాటు, ఆయుధ సంపత్తి కలిగి ఉండ డంలో భారత్ ముందంజలో ఉంది. గత 11ఏళ్లుగా 'మేకిన్ ఇండియా' కార్యక్రమం సాగుతోంది. దేశీయ కంపెనీలను ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తెచ్చిన పథకంగాఘనత కెక్కింది.అయినా ఎందుకో ఈపథకం కింద ప్రారంభించిన ఎన్నోరంగాల స్టార్టప్‌లు ప్రస్తుతం మూసివేతకు గురైనట్లు కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. స్వదేశీ మంత్రం దేశ స్వాతంత్ర్యానికి శక్తినిచ్చి ముందుకు నడిపించినట్లే తాజా పరిస్థితులు భారతదేశ శ్రేయస్సుకు ఆలవాలమవుతాయని ప్రధాని ఆదినుంచి చెబుతూనే ఉన్నారు. ట్రంప్ సుంకాల తాకిడి తర్వాత ఈనినాదం మరింత దద్దరిల్లిపోయింది. 11ఏళ్లుగా కొద్దోగొప్పగానో సాగుతున్న మేక్ ఇన్‌ఇండియా ప్రయత్నాలు ఈసారైనా మరింత ముందుకు సాగిపోతాయని ఆశిద్దాం.ప్రస్తుతం తెలిసోతెలియకో విదేశీవస్తువులు మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. కాని ఇక పైనైనా స్వదేశీతయారీ వస్తువుల వినియోగం అవసరమన్న విషయం విస్తృత ప్రాచుర్యంలోకి వినిమయంలోకి రావాలి.ఇకపై భారతీయులంతా దేశంలోతయారైన వస్తువులనే వినియోగించాలి. కొనుగోలు చేయాలి. ప్రతిదుకాణమూ స్వదేశీ వస్తువులనే అలంకరించాలి.స్వదేశీవస్తువులనే కొంటానని గర్వంగా ప్రతినపూనాలని ప్రధాని కోరుతున్నారు.ఈమేరకు అన్ని సందర్భాల్లోనూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఆ మేరకు తయారీ రంగం అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు.ఇతర దేశాలపై ఆధారపడడ మన్నది భారత్‌కు అతిపెద్దశత్రువని ఆనాడే ప్రధాని చెప్పారు.140 కోట్లమంది ప్రజల భావితవ్యాన్ని విదేశీ శక్తులపాలు చేయబోమని ఎంతో ఆత్మనిర్భరతతో ప్రకటించారు. 2014 సెప్టెంబరు 25న పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చిన'మేకిన్ ఇండియా' మళ్లీ స్వదేశీ వస్తు తయారీ ఉద్యమానికి పునరంకితం కావడం ఆహ్వానించదగినదే. ఈదేశానికి అవసరం కూడా.ఏడున్నర దశాబ్దాలుగా నెరవేరని ఆశయంకొత్త సంకల్పంతో ముందుకుసాగడం ఎంతోఅవసరం. తయారీ రంగంలోయేటా 12-14శాతం వృద్ధిరేటు,2022 నాటికి జిడిపిలో తయారీరంగం వాటాను 25 శాతానికి పెంచడమనే లక్ష్యంతో తొలిఅడుగులు వేసినాపూర్తి లక్ష్య సాధన జరుగలేదు. ఆనాటికి కనీసం 10కోట్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని కేంద్రప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఇప్పుడదే లక్ష్యంతో మేకిన్ ఇండియా పునఃసంకల్పంతో పరుగులుపెట్టాలని జాతిజనులందరూ కోరుకుంటున్నారు.

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో సంపాదించుకునేది శాశ్వతమైనది.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### నగరీకరణతో తడబడుతున్న నవీన సమాజం

నగరీకరణ అంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు జనాభా తరలిపోవడం,నగరాల విస్తరణ జరగడం, ఆధునిక జీవనశైలులు ఏర్పడటాన్నిసూచిస్తుంది.ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, విద్యావైద్య సదుపాయాలు, ఆధునిక జీవన సౌకర్యాలు నగరాలవైపు ప్రజలను ఆకర్షించే ప్రధాన కారణాలు. అయితే వేగంగా జరుగుతున్న నగరీకరణ అనేక సమస్యలకు కారణమైంది. అధిక జనాభా ఒత్తిడి, స్లమ్‌లు, మౌలిక వసతులకొరత, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం వంటి సమస్యలు పెరిగాయి.ఖర్చు జీవన విధానం పెరగడంతో న్యూ రిచ్ పీపుల్"లో కొత్త అలవాట్లు - లగ్జరీ షాపింగ్, వినోదం, రెస్టారెంట్ కల్చర్ విస్తరించాయి. దీని వలన పేద-ధనిక మధ్య అంతరం పెరుగుతోంది. గ్రామీణాభివృద్ధి, డీసెంట్రలైజేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల అవగాహనతోనే ఈ సవాళ్లను ఎదుర్కోవాలి.

- వెంకటరమణ, గిలకత్తుల

### విస్తరిస్తున్న కేన్సర్ ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రతిసంవత్సరం కోటికిపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయి.అభివృద్ధి చెందిన దేశాలు ముందస్తు స్క్రీనింగ్, అత్యాధునిక పరిశోధనల ద్వారా ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. అయితే, భారతదేశంలో వైద్య సౌకర్యాలు, ఆంకాలజిస్టులు, ఆధునిక యంత్రాలు చాలాతక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి ఒక సమగ్రవ్యూహం అవసరం. దీనిలో నివారణ, ముందస్తు గుర్తింపు, నాణ్యమైన చికిత్స, మానవ వనరుల పెంపు వంటి అంశాలు ఉండాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### దసరాకు బస్సు చార్జీలు పెంచరాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా స్పెషల్ అంటూ ఆకస్మాత్తుగా బస్సుచార్జీలు పెంచరాదు. గతంలో రాఖీ పౌర్ణమికి అధికచార్జీలు వసూలుచేసింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. పేద, మధ్యతరగతి వారిపై ఆర్థికభారం పడే అవకాశంఉంది. కావున దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### దిగజారిపోతున్న నైతిక విలువలు

రెక్కలొచ్చిక ఎగిరిపోవడం తప్పుకాదు. కానీ,ఆరెక్కలకు ప్రాణం పోసిన కన్నవారిని మరచిపోవడం ముమ్మాటికీ తప్పే! వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి, వారి సంరక్షణ కన్నబిడ్డలుతీసుకోవాలి. కాని, నేడు అలాజరగడం లేదు. కన్నబిడ్డలే తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కొందరు వృద్ధాశ్రమంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే సమాజంలో నైతిక విలువలు,మానవతా విలువలు దిగజారిపోతున్నాయి.దాంతో కుటుంబసంబంధాలు బలహీనపడుతున్నాయి. ధనంవచ్చాక గతాన్ని మర్చిపోవడం,పెళ్ళికాగానే కన్నవారిని వదులుకోవడం మంచిదికాదు.తల్లిదండ్రులను సంరక్షించడం, వారి బాగోగులు చూసుకోవడం కొడుకుల విధి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విదేశీ దిగుమతులను ఆపాలి

ఈమధ్య మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ విదేశీ వస్తువులను కొనకుండా స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వాటినే కోలుగోలు చేయాలని సందేశాలు ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్నసమయంలో గాంధీగారు ఇలాగే సందేశాలను యివ్వగా రోడ్ల మధ్యలో కొన్న విదేశీవస్త్రాలు, ఇతర సామాగ్రిని రాసిగా పోసి తగులబెట్టారు. మోడి గారి ఉపదేశం కార్యాచరణం కావాలంటే ముందుగా విదేశీ వస్తుతులను దిగుమతి చేయడం ఆపాలి.ఆపకపోతే జనాలు వాటికోసమే ఎగబడికొంటారు. కారణం ఏమంటే అవి చవకగా చక్కని పనితనం కలిగి ఉంటాయి. ఎగుమతి దిగుమతులు లేకపోతే దేశాలు అభివృద్ధి పథంలోకి పయనించలేవు. సాధ్యమైనంత వరకు స్వదేశీ తయారీలకు అన్ని రకాలసదుపాయాలు కలుగజేసి ప్రోత్సాహం ఇస్తే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రతీ మండలంలోనూ నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహం చూపించగలరు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిధుల కేటాయింపులు జరపాలి

ట్రంప్ మనకు అవకాశము కల్పిస్తున్నారు స్వశక్తితో ఎదగడానికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడానికి తద్వారా ఆత్మనిర్భరత సాధించడానికి. ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటీ 8 వ ప్రణాళికలో అమలు చేసిన విధానాన్ని అమలు చేయడం ఇప్పుడు భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ప్రపంచంలోనే అత్యుత్తమైన టెక్నో క్రాట్లు భారత్‌లోనే ఉన్నారు కాబట్టి వారి సేవలను భవిష్య తారలను అంతే నిపుణులుగా తయారు చేసుకోవడానికి ఉపయోగించాలి.

-భారత అవినాష్, జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెలుగుపై ఆర్భాటాలే కానీ ఆచరణేది?

**స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాం తాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబం ధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్ లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించిపెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మ భాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే ఎన్నో భాషలు కనుమరుగయ్యాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ,పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే ఇవి. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరోకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే మాట వాస్తవం కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అని పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడాల్సిందే. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం, ప్రోత్సహించడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లోనే మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు దాదాపు మూతపడ్డాయనేచెప్పొచ్చు. అక్కడక్కడ కొద్దిగా మిగిలి ఉన్నా అవికూడా కనుమరుగయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారినిప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు భాష దేశంలోనే ఒక విశిష్ట గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మలయాళం వంటి వాడుకలో ఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎన్నోదేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనవైపు అడుగులు వేస్తూ ఆయా భాషల ఉనికిని కాపాడుకోవడమే కాదు ప్రోత్సహించి ఉన్నత స్థానంలో ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా,వియత్నాం, థాయిలాండ్, మలేసియా తదితర దేశాల్లోవిద్యాబోధన పాఠశాలల స్థాయిలోనే మాతృభాషలో జరుగుతుంది. జింబాబ్వే తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషకే పరిమితం చేస్తున్నాయి. ఇక రష్యా, ఫ్రాన్స్,చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో సరైన పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో

ఒక్క మాట

తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమభావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం, నామోషిగా భావించే రోజులు దాపురించాయి. ఇంకొకపక్క తెలుగు అమలుకు ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికారభాష సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామమాత్రపు అధికారాలు కూడా ఆసంఘాలకు లేకుండాచేశారు. గతంలో పనిచేసిన అధికార భాషసంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు, సమావేశాలు పెట్టి సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అవి అలంకారప్రాయంగా తయారయ్యాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీ తెలుగులో ఉండాలని నిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుండి తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అన్ని పక్కన పెట్టి ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ఒకటో తరగతే కాదు,అంతకుముందు రెండేళ్లనుండి ప్రారంభమయ్యే విద్యాభ్యాసంలో నర్సరీ,ఎల్‌కేజి అంటూ ఇంగ్లీషులోనే మొదలు పెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన, సుమతీ, వేమన, దాశరథి, ధర్మపురి లక్ష్మీనర్సింహ లాంటి శతకాలు కనుమరుగైపోతున్నాయి. తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్ననిర్లక్ష్యం, అశ్రద్ధ సామాన్యులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేరాల్లో చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి న్యాయస్థానాల్లో దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే వాదనలు అప్పట్లో బాగా వినిపించాయి. దీనిపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ సమగ్ర అధ్యయనం చేసేందుకు క్షేత్రస్థాయిలో ఐదారువేల మందికిపైగా కిందిస్థాయి పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగ పత్రాన్ని తయారు చేయిస్తున్న విషయం ఆ అధ్యయనంలో వెలుగు చూసింది. తాను చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో అంతగా ప్రావీణ్యత లేని కిందిస్థాయి ఉద్యోగులు తర్జుమా చేయడంలో చాలా మారిపోతున్నాయి. బాధితుల్లో చాలా వరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో చార్జ్‌షీట్‌లో ఏమిరాశారో తెలియకుండాపోయి కేసులు వీగిపోతున్నాయి. కంప్యూటర్లు వచ్చిన తరువాత మరింత సులభమైపోయింది. ఇది పోలీసు శాఖకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. ప్రజలతో నేరుగా సంబంధాలుండే రెవెన్యూ, మున్సిపల్, రవాణా వైద్యఆరోగ్యం తదితర అన్ని శాఖల్లోనూ ఇవే ఇబ్బందులు సామాన్యులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎందరో బీదాబిక్కీలకే కాదు మధ్యతరగతి వర్గాలకు కూడా ఎంతోమేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియంది కాదు.దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కిందిస్థాయి పోలీసు అధికారులతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లోతమ ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా స్థానిక భాషల్లోనే జరుపుకుంటున్నారు. తెలుగురాష్ట్రాల్లో అమలు చేయాలంటే పెద్ద కష్టం కాదు. కొత్త చట్టం కూడా చేయాల్సిన పనిలేదు. ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో న్యాయాధికారులు తెలుగులో కూడా తీర్పులిస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులను దేశంలోని ఆయా భాషల్లోకి తర్జుమా చేసి అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాంతాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబంధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్‌లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# హెచ్-1బి కొత్త విధానంతో ప్రతికూల ప్రభావం?

రామ కిష్టయ్య సంగన భట్ల

అమెరికాలో ఉన్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించడానికి ఉపయోగించే ప్రధాన వీసా పథకం హెచ్-1బీ. 1990లో యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ద్వారా ఈ వీసా ప్రవేశపెట్టబడింది. అప్పటి నుండి ఇది అమెరికా టెక్నాలజీ, ఇంజినీరింగ్,వైద్య, పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతంప్రతి సంవత్సరం 85,000 హెచ్-1బీ వీసాలను జారీ చేస్తున్నారు. అందులో 65,000 సాధారణ కేటగిరీకి, 20,000 అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీ లేదా అంత కంటే పైచదువులు పూర్తిచేసిన వారికి కేటాయిస్తారు. గణాంకాల ప్రకారం ఈవీసాలలో దాదాపు 70శాతం వరకు భారతీయులకే లభిస్తున్నాయి. ఉదాహరణకు, 2022లో జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 72.6 భారతీయులే. 2019లో జారీ చేసిన 188,123 హెచ్-1బీ వీసాలలో 131,549 భారతీయులే పొందారు. ఈ సంఖ్యలు భారతీయ ఐటీ ప్రతిభ ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యం పొందిందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి ఐటీ సంస్థలు వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను అమెరికాలోని ప్రాజెక్టుల కోసం పంపుతున్నాయి.అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ఈ సమీకరణాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉంది. కొత్త మార్పుల ప్రకారం లాటరీ విధానానికి బదులు నైపుణ్యాలు,జీతస్థాయి ఆధారంగా వీసాలను కేటాయించనున్నారు. అంటే, ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగదారులకు ప్రాధాన్యం లభిస్తుంది.దీనివల్ల తక్కువ జీతాలతో భారతీయులను నియమించే ఔట్‌సోర్సింగ్ కంపెనీలకు గట్టి దెబ్బ తగలవచ్చు. అలాగే వీసా గడువు పొడిగింపు కఠినతరం చేయడం, డాక్యుమెంటేషన్ ప్రక్రియను మరింత కఠినతరం చేయడం వంటి అంశాలు కూడా చేరాయి.ఈ మార్పులు భారతీయ ఐటీ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. భారతీయ ఐటీ సేవల నుండి అమెరికాకు వచ్చే ఆర్థికలాభం 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 150 బిలియన్ అమెరికన్ డాలర్లు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులు సుమారు 4.5 లక్షల మంది ఉన్నారని అంచనా. వీరి మీద వీసా పరిమితులు విధించడం వల్ల ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాదు, వారి కుటుంబాల భవిష్యత్తు పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది.గ్రీన్ కార్డ్ ప్రక్రియలో భారతీయులకు ఎదురయ్యే ప్రధాన సమస్యలు వేచి చూసే కాల వ్యవధి. ప్రస్తుతం గ్రీన్‌కార్డ్ కోసం సుమారు 10-15 సంవత్సరాలు వేచి ఉండాల్సివస్తోంది. దీనివల్ల భారతీయ కుటుంబాలు అనిశ్చితి, ఆందోళనలో మునిగి పోతున్నాయి.చాలామంది ఇతర దేశాలు కెనడా,ఆస్ట్రేలియా,యూరప్ దేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. భారత ప్రభుత్వం ఈ విషయంపై పలు మార్లు అమెరికా అధికారులతో చర్చలు జరిపింది. 2017లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు కూడా హెచ్-1బీ వీసా సమస్య ప్రస్తావనలోకి వచ్చింది. ఇటీవల ప్రధాని మోడీ-ప్రెసిడెంట్ జో బైడెన్ సమావేశాల్లో కూడా ఇదేఅంశం ప్రస్తావనలోకి వచ్చింది. అమెరికా వీసాపరిమితులు భారతీయ ఐటీరంగాన్ని మాత్రమే కాకుండా అమెరికా టెక్‌రంగాన్నే దెబ్బతీయవచ్చని భారత్ స్పష్టంగా చెబుతోంది. ●

# ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగం కీలకం



డాక్టర్ రామకృష్ణ బండారు

ప్రపంచంలో వ్యాపార రంగాలలో పర్యాటక రంగం ఒక ప్రత్యేకమైనది. పర్యాటక రంగం ద్వారా దేశాలమధ్య సామజిక సాంస్కృతిక సంబంధాలు ఏర్పడతాయి. ఒకప్పుడు పర్యాటక రంగాన్ని దేశాల మధ్య వారధిగా, దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే ఒక మార్గంగా 'వ్యాపారేతర'దృష్టితో చూసేవారు. కానీ గడచిన కొన్ని దశబ్దాలుగా పర్యాటక రంగాన్ని పక్క వ్యాపార దృక్పథంతో చుస్తున్నారు. తమ దేశ అభివృధికి దోహదం చేసే ఒక 'వ్యాపార సేవ' గా పరిగణించి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాలను సుందరీకరించుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించుటే ధ్యేయంగా దేశీయవిధానాలను సైతం సరళీకరించుతున్నారు. కారణం, విదేశీ పర్యాటకులతో విలువైన విదేశీ ద్రవ్యం లభించడమే కాకుండా దేశాలకు ఆదాయ వనరుగా ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారడమే. ప్రపంచంలో కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా పర్యాటక రంగం ఆదాయం పైనే ఆధారపడి ఉన్నాయి. ఒకప్పుడు పర్యాటకం ఒక 'విలాసం' కాగా ఇప్పుడు ఇది ఒక 'నిత్యవసరం', ప్రజల జీవన స్థాయిలో వచ్చిన మార్పులే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో అయితే ఇది నిత్యకృత్యం. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగంలో నమోదవుతున్న వృద్ధే దీనికి నిదర్శనం. కరోనా ముందు, కరోనా తరువాత పర్యాటకరంగం ఆకాశమే హద్దుగా దూసుకుపోయింది.వరల్డ్ బ్యాంకు డేటా ప్రకారం, 1995సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల సంఖ్య 1.08 బిలియన్ కాగా 2019 సంవత్సరం నాటికి పర్యాటకుల సంఖ్య 2.4 బిలియన్ చేరుకుంది. ఇక ఆదాయ పరంగానుమిగిలిన సేవ రంగాలకంటే పర్యాటక రంగం ముందంజలో ఉన్నది. 1995 సం॥లో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ఆదాయం 427.57 బిలియన్ ఉంటే అది 2019 నాటికి 1.47 ట్రిలియన్‌కు చేరుకుంది. ప్రపంచ పర్యాటక మరియు ప్రయాణ మండలి 2020 గణాంకాల ప్రకారం, 1995లో ప్రపంచ 'స్థూల జాతీయోత్పత్తిలో' ట్రావెల్ అండ్ టూరిజం రంగం వాటా సుమారు 1.5 శాతం ఉండగా అది 2019 నాటికి ఆ సంఖ్య 10.3 శాతానికి చేరుకుంది. 2019 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 330 మిలియన్ల మందికి పర్యాటక రంగంలో ఉపాధి లభించింది. ప్రతీ పది మందిలో ఒకరు పర్యాటక రంగంలో ఉపాధి పొందుతున్న వారే. ప్రత్యక్ష ఉద్యోగ కల్పన కన్నా పరోక్ష ఉపాధి కల్పన ఈ రంగం ప్రత్యేకత. ఇక పెట్టుబడుల విషయానికి వస్తే 2010లో ఈ రంగంలో సుమారు 754. 6 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ప్రవాహం జరిగితే అది 2019 నాటికి 1.1 ట్రిలియన్‌కు చేరుకుంది. ఇది మొతం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల పెట్టుబడుల ప్రవాహంలో 4.5 శాతం.



ఈ గణాంకాలు చాలు పర్యాటక రంగం ప్రాముఖ్యతను ప్రపంచ స్థాయిలో అర్థం చేసుకోవడానికి. ఇక, మనదేశంలోను పర్యాటక రంగం చాలా కీలకమైనది. దేశ జిడిపిలో సుమారు 9 శాతం ఈ రంగం నుండే వస్తుంది. 2001 సంవత్సరంలో విదేశీ పర్యాటకుల రాక కేవలం 2.54 మిలియన్ ఉండగా అది 2019 కి 10.93 మిలియన్ కు చేరుకుంది. అదేవిధంగా, విదేశీ మారక ద్రవ్యం 2001లో 3,198 మిలియన్ ఉండగా అది 2019 కి సుమారు 30,058 మిలియన్‌కు చేరుకుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఈ రంగంలో ఎక్కువే. 2019 వరకు ఇలా దేశ ఆర్థిక వ్యవస్తకే కాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ఇంధనంలా దోహదపడిన పర్యాటక రంగం కరోనా మహమ్మారి కారణంగా దారుణంగా దెబ్బతిన్నది.వరల్డ్ టూరిజం బారోమీటర్ 2025 నివేదిక ప్రకారం, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య 2020 సంవత్సరంలో 407 మిలియన్, 2021లో 457 మిలియన్, 2022 లో 960 మిలియన్ 2023 లో 1286 మిలియన్ కాగా 2024 నాటికి 1400 మిలియన్‌కు చేరుకుంది. గత నాలుగేళ్లలో పర్యాటక రంగం ఎంతగానో పుంజుకుంది. ఇక అంతర్జాతీయ పర్యాటక ఆదాయం కూడా 2020లో 558 బిలియన్, 2021లో 638 బిలియన్, 2022 లో 1120 బిలియన్, 2023 లో 1380 బిలియన్, 2024 లో 1,900 బిలియన్ డాలర్‌కు చేరుకుంది. అటు ఉద్యోగ అవకాశాలు కూడా పర్యాటక రంగంలో రోజురోజుకు పెరుగుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచ జిడిపి పర్యాటక రంగంవాటా సుమారు 10 శాతం. కరోనా తరువాత ఇండియాలో పర్యాటక రంగం గాడినపడటానికి అటు రాష్ట్ర ప్రభుత్వాల చొరవతోపాటు,ఇటు కేంద్ర ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకుంటున్నాయి. స్వదేశ్ దర్శన్ స్కీమ్ క్రింద, 71 ప్రాజెక్ట్స్ అభివృది కోసం 2022 సంవత్సరంలోలో సుమారు రూ.5500 కోట్లు కేటాయించింది కేంద్రప్రభుత్వం.అలాగే,500 కంటే ఎక్కువ పర్యాటక ప్రదేశాలలో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది.ఏప్రిల్ 2022లో, హెరిటేజ్ సర్క్యూట్ థీమ్ కింద మంత్రిత్వశాఖ 10కొత్త ప్రాజెక్టులను మంజూరు చేసింది.కేవలం సాంప్రదాయ టూరిజం ప్రొడక్ట్స్ కాకుండా, నిచ్ టూరిజం ప్రొడక్ట్స్‌లను డెవలప్ చేసి ఎక్స్పిరియన్స్ టూరిజంను పర్యాటకులకు అందించే విధంగా నిర్ణయాలను తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ టూరిజంలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. 2023లో దేశ హెల్త్ టూరిజం మార్కెట్ 6.79 బిలియన్ డాలర్లకు చేరుకుంది.గణాంకాల ప్రకారం, ఇండియా నుండి విదేశాలు చూడ్డానికి వెళ్లే పర్యాటకుల సంఖ్య ఎక్కువ.అందుకే డొమెస్టిక్ పర్యాటక ప్రాంతాలను అభివృది చేసి 'ఇన్ బౌండ్ టూరిజం'ను పెంచేలా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుంది. కేవలం పాలసీల రూపకల్పన, కేటాయింపులతో సరిపెట్టకుండా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం తన పర్యటనల ద్వారా దేశంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేస్తున్నాడు. గత ఏడాది ప్రధానిమోడీ లక్షద్వీప్ను ఎందుకు సందర్శించారో, అందులోనిలక్ష్యమేంటో తెలియనిది కాదు!భారతీయ పర్యాటక ప్రాంతాల ప్రమోషన్ లో భాగంగానే లక్షద్వీప్ స్నార్కెలింగ్, గుజరాత్ పంచకుయ్ బీచ్ లో స్కూబా డైవింగ్ చేశారు ప్రధాని మోడీ. తద్వారా, ఆయాప్రాంతాలలో పర్యాటకుల తాకిడి పెరిగింది. అంతే కాదు, వచ్చే ఐదేళ్లలో స్విట్జర్లాండ్ను మరిపించేలా కశ్మీర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు ప్రధాని. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలవలన కశ్మీర్ ప్రాంతం పర్యాటకంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇలా పర్యాటక రంగం అభివృద్ధి వలన ఆర్థిక వ్యవస్థ బలపడడంతో పాటు సామాజిక, సాంస్కృతిక సంబంధాలు బలపడతాయి. పర్యాటక రంగం వికసిత భారత్ 2047లో కీలకపాత్రను పోషించనుంది. ●



## ఎమ్మెల్యే బాలకృష్ణ పోస్టర్ ప్రదర్శనతో
# తిరుపతిలో భూమన ఇంటివద్ద ఉద్రిక్తత

**తిరుపతి,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం ,వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై హిందూపురం ఎమ్మెల్యే,సినీనటుడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసిపి నేతలు మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఆయన అలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని పెద్దఎత్తున నిరసిస్తూ వైసిపి నేతలు శుక్రవారం ఉదయం తిరుపతిలోని భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటివద్ద ఆందోళన చేశారు. బాలకృష్ణ డిసిబిలిటీ పోస్టర్‌ను ప్రదర్శించడంతో సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. దీంతో పోలీసులకు వైసిపి నేతలకు మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది.వైసిపి నేతల చేతుల్లో ఉన్న బాలకృష్ణ పేరుతో ఉన్న డిసిబిలిటీ పోస్టర్‌ను,అప్పట్లోని వార్త ప్రచురించిన ఓ పత్రిక నులాక్కునే ప్రయత్నంతో ఇరువర్గాలకు తోపులాట జరిగింది.

పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బాలకృష్ణను అరెస్ట్ చేయాలని వైసిపి నేతలు మల్లం రవిచంద్రారెడ్డి, సురేష్, రాజేంద్ర, ఉదయ్‌వంశీ, అజయ్, ఇమామ్ , మహి తదితరులు డిమాండ్ చేశారు. వైసిపి నేతలను పోలీసులు బలవంతంగా అదుపుచేశారు.

## డయేరియా, జిబి వ్యాప్తి కాకుండా కలెక్టర్లు
# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
### సిఎస్ విజయానంద్



సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష చేస్తున్న సిఎస్ విజయానంద్

**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా,జిబి వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా,జిబి వంటి కేసులు వస్తే వెంటనే ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతోపాటు మంచినీటి పైపులైన్ల లీకేజిలను పూర్తిగా నియంత్రించాలని చెప్పారు. ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్‌ను పూర్తిగా మూసి వేయాలన్నారు. డ్రైన్ వెంబడి ఉండే మంచినీటి పైపులైన్లు లీకేజి లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి,కృష్ణా నదులకు వరద ప్రవాహం పెరుగు తున్నం దున ఆయా నదుల పరి వాహక ప్రాంతాల జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు ప్రజ లను అప్ర మత్తం చేయాలని సిఎస్ విజయ నంద్ ఆదే శించా రు. రానున్న 3రోజుల వర్షా లు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి,ఆర్టీజిఎస్ సిఈఓ మరియు ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ నదుల్లో ప్రస్తుత వరదనీటి ప్రవాహం,వివిధ రిజర్వాయర్లలో నీటి ప్రవాహం రానున్న రెండుమూడు రోజులకు సంబంధించిన వాతావరణ ముందస్తు సమాచారం వివరాలను సిఎస్‌కు వివరించారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు
# నృత్యాల నయనానందం



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాత వార్తప్రతినిధి:** సప్తగిరులపై మొదలైన శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో స్వామి వారి వాహనసేవల ముందు పలు రకాల కళారూపాలు అటు మలయప్పకు ఇటు భక్తులకు నయనానందంగా మారాయి. బ్రహ్మోత్సవాల్లో మొత్తం 28 రాష్ట్రాల నుండి కళాకారులు తమ సాంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. ఆద్యంతం ఆకర్షణీయంగా మారింది. భక్తులను ఉత్సాహపరిచేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం సింహావాహనసేవలో 9రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాలు తమ వైభవాన్ని మరింతగా చాటారు. తెలంగాణ,గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, ఝార్ఖండ్ ,అస్సాం ,పశ్చిమబెంగాల్ ఇలా అనేక రాష్ట్రాల కళాప్రదర్శనలు భక్తులకు అనుభూతిని కలిగించాయి.

## బ్రహ్మోత్సవాల వేళ గోవిందుని సేవలో
## బంగారుభక్తుడు - భారీగా ఆభరణాలధారణ

**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిపై ఏకంగా ఆరుకిలోల బంగారు ఆభరణాలు ధరించి ఓ భక్తుడు స్వామివారి బ్రహ్మోత్సవాల వేళ తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. హైదరాబాద్‌కు చెందిన హోఫ్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయకుమార్ శుక్రవారం ఉదయం ఇలా బంగారు ఆభరణాలు ధరించి రావడంతో ఆలయం వెలుపల ఆయన్ను చూసేందుకు ,ఫోటోలు తీసుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఆయన మెడలో భారీ బంగారు గోలుసులు, చేతులకు కడియాలు, ఉంగరాలతో స్వామివారి సేవలోపాల్గోన్నారు. ఆలయమాఢవీధుల్లో కనిపించాడు. భక్తులు ఒకింత ఆశ్చర్యం చెందారు.

## సాయిబాబా శతజయంతి సందర్భంగా ధర్మవరం ఎక్స్ ప్రెస్ హిందూపురం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మచిలీపట్నంధర్మవరంమచిలీపట్నం మధ్య నడుపు తున్న ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను హిందూపురం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్ట పర్తిలో నవంబర్ 23న జరిగే సత్యసాయి శతజయంతి ఉత్స వాలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో యాత్రికుల సౌకర్యార్థం దక్షి ణ మధ్య రైల్వే ప్రస్తుతం మచిలీపట్నం నుండి ధర్మవరం వెళ్ళే నెంబర్ 17215 రైలును నవంబర్ 20 నుంచి 26 వరకు,

అలాగే ప్రస్తుతం ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్ళే నెంబర్ 17216 రైలును నవంబర్ 21 నుంచి 27 వరకు హిందూపురం వరకు పొడి గించింది.

# స్వదేశీ పరిజ్ఞానంతో బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్క్
### - నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ



మీడియాకు వివరాలు తెలుపుతున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** భారతదేశవ్యాప్తంగా శనివారం నాడు బిఎస్ఎన్ఎల్ స్వదీశీ పరిజ్ఞానంతో రూపొందించిన 4జి నెట్వర్క్ ను భారత ప్రధాని మోదీ ప్రారంభిస్తారని బిఎస్ఎన్ ఎల్ అధికారులు తెలిపారు. దీనిని త్వరలో సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ ద్వారా 5జిగా మార్చవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ కింద బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు దేశవ్యాప్తంగా 92,600 సరికొత్త 4జి సైట్స్ మరియు డిబిఎన్ ఆర్థిక మద్దతు ద్వారా నిర్మితమై 26,707 మారుమూల గ్రామాలకు 4జి సేవలు అందించే 14,180 సైట్స్‌ను అక్టోబర్ 27న ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు. హిమాలయాల నుండి ద్వీప భూభాగముల వరకు అత్యంత భద్రత, అందుబాటు ధరలతో పటిష్టమైన కనెక్టివిటీని అందిస్తున్నామన్నారు. 20 24-25లో ఏపి సర్కిల్‌లో రు.1086 కోట్లు ఆర్జించిందన్నారు. అలాగే పలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేసి లోన్‌ఫ్రీ సంస్థగా బిఎస్ ఎన్ఎల్ ఏర్పడుతుందన్నారు. దీంతో పాటు ప్రకృతి విపత్తులైన హుద్‌హుద్, తిత్లి సమయాల్లో, పుష్కరాల సమయంలో నిరంతరాయ సేవలందించామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రౌండ్ ఆప్టికల్ ఫైబర్‌ను నిర్మించుకుని వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నామన్నారు. దేశంలోనే అతిపెద్ద లాండ్‌లైన్ నెట్వర్క్ ఉన్న తమ సంస్థ టెలికాం పరిశ్రమలో సాంకేతిక వృద్ధి, టారిఫ్ వంటి సవాళ్ళను అధిగమించి మారుమూల గ్రామాలకు సైతం బిఎస్ఎన్ విస్తరించి సేవలందిస్తోందన్నారు. లాండ్‌లైన్ సాంకేతికత సిల్వర్ జుబ్లి ఉత్సవాలకు సిద్ధమయిందన్నారు.

# రెండు రోజులుగా పలుచగానే మాడవీధుల గ్యాలరీలు
## - వాహనసేవల వీక్షణకు తగ్గిన భక్తులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో రోజూ స్వామివారికి సేవలు, కైంకర్యాలు, ఉత్సవాలు జరిగినా ఏడాదిలో తొమ్మిది రోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. స్వామివారి వాహనసేవలు మొదలైనరోజు నుండి ఐదవరోజు గరుడవాహనసేవ,ఏడవరోజు ఉదయం రథోత్సవం, చివరిరోజు చక్రస్నానం మహోత్సవ వేడుకలకు భారీగానే భక్తులు ఉంటారు. తిరుమల ఆలయ నాలుగుమాఢవీధుల్లో గ్యాలరీల్లో దాదాపు 1.80లక్షలమంది భక్తులు వాహనసేవలు వీక్షించే ఏర్పాట్లు ,అవకాశం ఉంది. అయితే గత రెండురోజులుగా మాఢవీధుల్లోని గ్యాలరీలు పలుచగా మారాయి. తిరుమలకు వచ్చే భక్తులు సంఖ్య కూడా సాధారణరోజుల్లాగే 80వేలమంది వరకు ఉంది. బ్రహ్మోత్సవాలు మొదలైన 24వతేదీ భక్తుల సంఖ్య గమనిస్తే 58,628మంది, 25వతేదీ 67వేలమంది, 26వతేదీ సాయంత్రం వరకు 36వేలమంది భక్తులు మూలవిరాట్టును దర్శనం చేసుకోగలిగారు. గ్యాలరీల్లో ఉండే భక్తులే స్వామివారిని దర్శించుకోవడం విశేషం. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వీక్షణకు భక్తులు తగ్గడంపై టిటిడి అధికారులు కూడా పునరాలోచనలో పడ్డారు. ఓ వైపు దసరా సెలవులు కూడా కొనసాగుతున్నాయి. మరో వైపు ఈ ఏడాది సుమారు 18.50కోట్ల రూపాయలు వ్యయంచేసి బ్రహ్మోత్సవ భక్తులను ఆకట్టుకునే విధంగా ఏడుకొండలపై 9.50కోట్ల రూపాయలతో సివిల్ ఇంజనీరింగ్ పనులు, ఇది వరకు ఎన్నడూలేనంతగా భారీ ఎత్తున ,సర్వాంగసుందరంగా 5.50కోట్ల రూపాయలతో విద్యుద్దీపాలంకరణలు, దాతల విరాళాలతో 3.50కోట్ల ం ా ఎా య ం ల ం పుష్పాలంకరణలు చేపట్టారు. ఇవంతా అద్భుతంగా కనువిందుచేస్తున్నాయి. అయినా భక్తులు ఉత్సాహం



చూపకపోవడం వెనుక టిటిడి భద్రత అధికారులుఅత్యుత్సాహం తీరు పై విసిగిపోయారా?లేక సకల సౌకర్యాలు కల్పించినా ...జనవరిలో జరిగిన తొక్కిసలాట ఘటనతో భయపడ్డారా?అనేది మాత్రం సమాధానాలు లేనివే. మరీ ఈ ఏడాది తిరుమలఅంతటా కన్నులపండువగా శోభాయమానంగా అలంకరించారు. గ్యాలరీల్లో సకల సౌకర్యాలు కల్పించారు. శుక్రవారం ఉదయం సింహవాహనసేవకు స్వామివారి రాకముందు ఉత్తరమాఢవీధి గ్యాలరీలు పూర్తిగా భక్తులు లేక ఖాళీగా కనిపించడం,

పడమర మాఢవీధిలోని గ్యాలరీల్లో అంతంతమాత్రంగా భక్తులు ఉండటం కనిపించింది.

తూర్పుమాఢవీధి, దక్షిణమాఢవీధి గ్యాలరీల్లో భక్తులు అంతంతమాత్రంగానే వాహనసేవ వీక్షించారు. మరీ నేడు (శనివారం)పెరటాసి మాసం రెండవవారం, రేపు(ఆదివారం) రాత్రికి గరుడ వాహనసేవకు భక్తులు తరలి వస్తారని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి.

# సినీ రంగంలో దిగ్గజం చిరంజీవిపై అహంకార వ్యాఖ్యలు తగవు
## బాలకృష్ణ వ్యాఖ్యలపై తోట త్రిమూర్తులు మండిపాటు

**కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త):** సినీరంగం లో దిగ్గజం లాంటి చిరంజీవి పై బాలకృష్ణ అహంకార పూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ ఛైర్మెన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు. శాసన సభ సాక్షి గా సినీనటుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, చిరంజీవి లపై చేసి న వ్యాఖ్యలను ఖండించారు. ఆయన మాట్లా డుతూ బాలకృష్ణ మాటలు ఈ రాష్ట్రం అంతా చూసారన్నారు. అహంకార పూరిత వ్యాఖ్యలు బాలకృష్ణ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. బాలకృష్ణ అధికార మదంతో ఈ వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు.చిరంజీవి తత్వం ఏమిటో తెలిసి కూడా ఇలా వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు.మూడు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికైన బాలకృష్ణ కు సభా మర్యాదలు తెలియదా అంటూ ప్రశ్నించారు. సభలో లేని, అసలు సంబంధమే లేని చిరంజీవి పేరు ఎలా ఎత్తారని ధ్వజమెత్తారు. చిరంజీవి చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరిని ఎంతో మర్యాద తో మాట్లాడతారని పేర్కొన్నారు. చిరంజీవిని ఆనాడు జగన్ అవమానించారని చంద్రబాబు సైతం విమర్శించారని ఈ రోజు చిరంజీవి విడుదల చేసిన లేఖ చూస్తే ఆనాడు ఏం జరిగిందో ఇట్టే అర్థమోతుందని వివరించారు. సినీరంగ దిగ్గజం చిరంజీవిని వీడూ వాడు అనడం ఎంత మాత్రం సరి కాదన్నారు. దీనికి వంత పాడినట్లు కామినేని శ్రీనివాస్ వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు.బాలకృష్ణ జగన్ ను సైకో అన్నారని సైకో ఎవరో అందరికి తెలుసన్నారు. బాలకృష్ణ కంటే పెద్ద సైకో ఎవరని ప్రశ్నించారు.అప్పట్లో నిర్మాత బెల్లంకొండ పై తుపాకీ తో కాల్పులు జరిపి అనంతరం పిచ్చి వాడినని సర్టిఫికెట్ ఎవరు తెచ్చుకున్నారో తెలుసుకొని మాట్లాడాలని ఆ కేసు నుండి బయట పడేందుకు ఆయన ఏమి చేశారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.అధికారం శాశ్వతమని భావించి విర్రవీగొద్దని హెచ్చరించారు. సమయం వచ్చినపుడు రాష్ట్ర ప్రజలు దీనికి సరైన సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. చిరంజీవి వ్యాఖ్యలకు తీవ్ర పరిణామలు ఉంటాయని హెచ్చరించారు.

ఇవి తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు.ఈ చర్చ జరిగే సమయంలో స్పీకర్ వాటిని రికార్డుల నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు. స్పీకర్ గౌరవం పెరిగేదన్నారు. ఇటు వంటి దురదృష్టకర ఘటనలు పునరా వృత్తం కాకూడదని కోరుకుంటున్నానని చెప్పారు. చిరంజీవికి బాలకృష్ణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని దీంతో బాలకృష్ణ గౌరవం మరింత

# మండలిలో ప్రోటోకాల్ రగడ

**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** శాసన మండలిలో గందరగోళం నెలకొంది. మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ని కూటమి ప్రభుత్వం అవమానించిందంటూ వైసీపీ సభ్యులు నిరసన వ్యక్తంచేశారు.చైర్మన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విపక్షనేత బొత్స సత్య నారాయణ మాట్లాడుతూ మండలి చైర్మన్ ను తరచు అగౌరవ పరుస్తున్నారని మండి పడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో క్యాంటిన్ భవనం ప్రారంభోత్సవంలో మండలి చైర్మన్ పేరు పెట్టలేదని విమర్శించారు. ప్రారంభోత్సవానికి రావాలని మండలి చైర్మన్‌ను కనీసం పిలువ లేదని ఆరోపించారు. ఇక్కడ వ్యవస్థ ముఖ్యం వ్యక్తులు కాదన్నారు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు మండలి చైర్మన్‌ను ఆహ్వా నించలేదన్నారు. సభా నాయకుడైన సీఎం సభకు వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ తాను చైర్మన్ సీట్లో ఉండగా తనపై చర్చ జరగడం ఇష్టంలేదన్నారు.చైర్మన్ స్థానంలో ప్యానల్ స్పీకర్‌ను కూర్చొబెడతానని అన్నారు.వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో ఈ అంశంపై స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చట్టసభలపై మాకు అపారగౌరవం ఉందని,మండలి చైర్మన్‌ను అవమానించారనడం సరైంది కాదన్నారు.ఆహ్వాన పత్రికలో మండలి చైర్మన్ పేరు లేకపోవడానికి కారణాలు తెలుసు కుంటామని సభలో జరిగే అంశాలకు సీఎం చంద్రబాబుకు సంబంధం లేదన్నారు. మోషన్ రాజు తిరుపతి సభకు రానన్నారని, అధికారులు ఈ విషయం చెప్పారన్నారు. దీనిపై చైర్మన్ మోషన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టించకండి అంటూ చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ధర్మవరం ఎక్స్‌ప్రెస్ హిందూపురం దాకా పొడిగింపు

## సత్యసాయి జయంతి స్పెషల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన నాన్‌గెజిటెడ్ సిబ్బందికి శనివారం బోనస్ చెల్లించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ లో పనిచేస్తున్న 13 వేల మందికి పైగా రైల్వే ఉద్యోగులకు గత 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.24.13 కోట్ల రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా దసరా పండుగ సమయంలో రైల్వేలో పనిచేసే నాన్‌గెజిటెడ్ సిబ్బందికి ఉత్పాదకతతో కూడిన బోనస్ చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. దసరా పండుగ సందర్భంగా రైల్వే సిబ్బందికి బోనస్ ను మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేయడంతో, రైల్వేబోర్డు డిప్యూటీ డైరెక్టర్ మనోజ్ కుమార్ బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను ( ఆర్ బి ఇ నెంబర్. 101/2024, తేదీ 2409 2025) జారీచేసారు. దీంతో జోనల్ అధికారులు, గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం యు.సుధాకర్ ల ఆదేశాల మేరకు డి పి ఓ కోఆర్డినేషన్ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, సీనియర్ డి ఎఫ్ ఎం వై.సందీప్ ల అధ్వర్యంలో బోనస్ చెల్లింపులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది రైల్వేలోని వివిధ విభాగాలకు చెందిన 151 బిల్ యూనిట్ లలో పనిచేస్తున్న దాదాపు 13 వేల 783 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల,13 లక్షల,65 వేల, 629 రూపాయల బోనస్ చెల్లించేందుకు పర్సనల్, అకౌంట్స్ విభాగాల ప్రత్యేక సెల్స్ సిబ్బంది రేయింబవళ్ళు పని చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## ముత్యపువాహనంలో మలయప్ప



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా ,కొలిచిన వారిని చల్లగా చూసే భగవంతుడుగా కీర్తింపబడుతున్నాడు. దేవదేవుడు శ్రీవారికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి మలయప్ప స్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులనుకటాక్షించారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత రాత్రి వాహనమండపంవద్ద ముత్యపుపందిరిపై వేంచేపుచేశారు. ఇక్కడ అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. అనంతరం స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢ వీధుల్లో విహరిస్తూ భక్తులనుకటాక్షించారు. ముత్యాలు విలువైనవి.చల్లదనాన్ని ప్రసాదిస్తాయి. తెల్లనికాంతులీనుతుంటాయి. ఏడుకొండలవాడా గోవిందా అంటూ భక్తులు నామస్మరణలుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గోన్నారు.

## సింహవాహనంపై యోగ నరసింహుడు



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** యోగనరసింహస్వామి అలంకారంలో అనంతతేజోమూర్తి ఏడుకొండల వేంకటేశ్వరుడు సింహవాహనాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. సప్తగిరులపై జరుగుతున్న గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు శుక్రవారం ఉదయం మలయప్పస్వామి యోగనరసింహుడు అలంకారంలో భక్తులనుబ్రోవడానికి వచ్చానంటూ దర్శనభాగ్యమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతు అందుకున్న యోగనరసింహుడు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించాడు.దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనంసమానప్రయత్నంలో వుంటామని ఈ సింహనోత్సవం ద్వారా శ్రీనివాసుడు నిరూపించారు. ఆలయంలో యోగనరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమలదారిలో లక్ష్మీనరసింహుడై వున్నాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి,సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టీస్ ఎన్‌వి రమణ దంపతులు, మాజీ సిఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు బోర్డుసభ్యులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గోన్నారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనం సకలశుభకరం
### - సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని బ్రహ్మోత్సవాల వేళ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్థించినట్లు చెప్పారు. జస్టీస్ ఎన్వీ రమణ దంపతులు శుక్ర వారం ఉదయం నైవేద్యాల విరామ సమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ స్వాగతం పలికారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు. అనంతరం ఆయన సింహవానసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## కరెన్సీనోట్లతో శ్రీమహాలక్ష్మీ దేవి అలంకారం



**తిరుపతి,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేవీ నవరాత్రుల్లో భాగంగా మొగిలిచెర్లలోని దత్త మందిరంలో కొలువైన దుర్గామాత శుక్రవారం ఉదయం శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని పూర్తిగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. జగన్మాత మహాలక్ష్మి అవతారంలో దుష్టసంహారం చేసి లోకాలను కాపాడారు. ధన,ధాన్య, ధైర్య, విజయ,విద్య, సౌభాగ్య, సంతాన,గజలక్ష్మీరూపాల్లో అష్టలక్ష్ములుగా అమ్మవారు దర్శనమిస్తారు. నెల్లూరుజిల్లా లింగ సముద్రం మొగిలిచెర్లలోని దత్తాత్రేయ మందిరంలో దుర్గామాతకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్, పవని విష్ణుకౌశిక్, అర్చకులు ప్రత్యేక నివేదనలు సమర్పించి భక్తులకు పంపిణీచేశారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లు అభినందనీయం
### : మాజీ సిఎస్ ఎల్వీసుబ్రమణ్యం



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బావున్నాయని, టిటిడి అధికారులు చక్కగా భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారని మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం తెలిపారు. స్వామివారి వాహనసేవల్లో పాల్గొంటున్న భక్తులకు సకల శుభాలు కలగాలని, భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం నైవేద్యాల విరామసమయంలో ఎల్‌వి సుబ్రమణ్యం ఆలయంలోనికి చేరుకున్నారు .ఆలయ అధికారులు స్వాగతం పలికి వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అందించి ,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేటి రాత్రి నుండి ఘాట్‌లో - ద్విచక్రవాహనాలు బంద్

**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...పెరటాసిమాసంతో బాటు ఆదివారం రాత్రికి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ జరగనుండటంతో తిరుమలకు పెద్దసంఖ్యలో భక్తులు చేరుకుంటారని టిటిడి అంచనావేస్తోంది. ఈ కారణంగా నేటి రాత్రి 8గంటల నుండి సోమవారం ఉదయం 6గంటల వరకు తిరుమల-తిరుపతి,తిరుపతి-తిరుమల ఘాట్‌రోడ్లపై ద్విచక్రవాహనాలను పూర్తిగా నిషేధించారు. స్థానికులేగాక ఇతర ప్రాంతాలనుండి భక్తులు ద్విచక్రవాహనాలను తిరుపతిలోనే పార్కింగ్‌చేసేలా చూడాలని కోరారు. ఆదివారం సాయంత్రం జరగనున్న బ్రహ్మోత్సవ గరుడసేవలో పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి.

ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నారు. రేపు సాయంత్రం 6.30గంటలకు గరుడవాహనసేవ ప్రారంభమవుతుంది.

## స్కేటింగ్ క్రీడాకారిణికి అభినందనలు


చైత్రదీపికకు ప్రశంసాపత్రం అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడా కారిణి పి.చైత్రదీపిక శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఇటీవల ఆస్ట్రేలియాలోని మోంట్ వారెన్‌లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో పేర్ స్కేటింగ్, ఇన్‌లైన్, కపుల్ డాన్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించి, మూడు బంగారు పతకాలు గెలుచుకుంది. ఈ విజయాలతో దేశానికి అంతరా జ్తీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు చైత్రదీపికను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు. చైత్రదీపికకు ప్రశంసా పత్రం అందజేసారు.



## వేడి పాల పాత్రలో పడి
# చిన్నారి మృతి

**- బుడి బుడి అడుగులతో సందడి చేసేచిన్నారి**

**- బాలిక మృతిని జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు**

**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** బుడి బుడి అడుగులు వేస్తూ ఇళ్లంతా తిరుగూ సందడిచేసే చిన్నారి మృతిచెందడం బాధాకరం. నీకు అప్పుడే నిండు నూర్లే నిండాయా అంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెల్లితే అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె అక్షిత (17 నెలలు) గురుకుల పాఠశాలలో ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లి విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వేడిపాల పాత్రలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తల్లి కృష్ణవేణి గమనించి చిన్నారిని బయటకు తీసి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చిన్నారికి మెరుగైయిన చికిత్సకొరకు కర్నూల్‌కు రెఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారి మృతికి కారణమైన గురుకుల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వర్శిటీల్లో రాజకీయాలొద్దు!

**● అలా చేస్తే కఠిన చర్యలు ● ఏయూలో విద్యార్థుల ఆందోళన సరికాదు**

**● క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడమేంటి? ● విద్యాశాఖ మంత్రి లోకేష్ మండిపాటు**



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి మృతి చెందడంతో ఉద్రిక్తత నెలకొంది... నిన్నటి నుండి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు... వీసీ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థి మృతిపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. వర్సిటీలో రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిన్న ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని తెలిపారు. అయితే, అంబులెన్స్‌లో తీసుకెళ్ళినా కాపాడలేక పోయారని అన్నారు. కానీ, కొందరు ఉద్దేశ్యపూర్వకంగా క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడం సరికాదని హితవు చెప్పారు. విద్యాలయాల్లో రాజకీయ జోక్యం ఉండకూడన్నారు. ఆంధ్రా యూనివర్సిటిని టాప్- 100లో ఉంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు లోకేష్. ప్రభుత్వం ఎలాంటి చర్చలకైనా సిద్దంగా ఉందని, అంతేకానీ వైస్ ఛాన్సిలర్‌లను ఇబ్బంది పెట్టడం, ఆటంకాలు సృష్టించడం సరికాదన్నారు. అలా కాకుండా రాజకీయం చేస్తామంటే కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో జరిగిన అవకతవకలపై కమిటీ వేస్తాం. 100 రోజుల్లోపు రిపోర్ట్ తెప్పించి యాక్షన్ తీసుకుంటామని మంత్రి లోకేష్ ప్రకటించారు. కాగా బిఇడి సెకండ్ ఇయర్ విద్యార్థి మణికంఠ మృతి పట్ల విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు గురువారం రాత్రి వీసీ చాంబర్‌లోకి చొచ్చుకొని పోయి రచ్చరచ్చ చేశారు. శుక్రవారం రోజు యూనివర్సిటీ బంద్‌కు విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. అందులో ఈ రోజు పరీక్షలు, క్లాస్‌లు బహిష్కరించి ఆందోళనకు దిగారు. అయితే, విజయనగరానికి చెందిన వింజమూరి వెంకటసాయి మణికంఠ అనే 25 ఏళ్ళ విద్యార్థి యూనివర్సిటీలో బీఈడీ రెండో సంవత్సరం చదువుతూ క్యాంపస్‌లోని శాతవాహన హాస్టల్‌లో ఉంటున్నారు. గురువారం ఉదయం వాష్‌రూంలో జారిపడ్డారు. విద్యార్థులు వెంటనే వర్సిటీ ఆవరణలో ఉన్న డిస్పెన్సరీకి ఫోన్ చేసి అంబులెన్స్‌ను రప్పించినా ప్రాణాలు కాపాడలేకపోయారు. తనకు ఊపిరి అందడం లేదని, ఆక్సిజన్ పెట్టాలని మణికంఠ కోరారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ఆ తర్వాత కేజీహెచ్‌కు తీసుకువెళ్ళారు. కానీ, అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు అప్పటి నుంచి ఆందోళన చేస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో పరిశ్రమలు మస్తు... ఉపాధి శూన్యం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర నియోజకవర్గంలో పరిశ్రమలు లెక్కలేనన్ని ఉన్నాయని అయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగా ఉన్నాయని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శుక్రవారం శాసనసభ ప్రశ్నల సమయంలో ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో సుమారు 100 పరిశ్రమలకు పైగా పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇదో పారిశ్రామిక హబ్‌గా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అయితే ఇక్కడి పరిశ్రమల్లో పొరుగు రాష్ట్రాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని, కానీ స్థానికులకు ఉపాధి రావటం లేదని దాంతో ప్రజలు తనను నిలదీస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. అపాచి లాంటి పరిశ్రమలు ఎందుకో పునాది రాళ్ళకే పరిమితమయ్యాయని సుధీర్‌రెడ్డి వివరించారు. రూ.6 వేల కోట్లతో చేపట్టిన మన్నవరం భెల్ ప్రాజెక్టు మూతపడిందన్నారు. ఆ స్థలాన్ని ఇతర పరిశ్రమలకు కేటాయిస్తే కొత్త పరిశ్రమలు వస్తాయని సుధీర్‌రెడ్డి ప్రస్తావించారు.

అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రస్తావించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుద్ధ్య కార్మికుల కొరత, గ్రీన్ అంబాసిడర్లకు 6నెలల జీతాలు ఇవ్వటం లేదని, రైతులకు అవసరమైన యూరియా అందించటంలో కొందరు డీలర్లు కాంప్లేక్సు ఎరువుల పేచీ పెడుతున్నారని ప్రస్తావించారు.




## మహాలక్ష్మీ అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని మహాలక్ష్మీ అలంకారంలో కరెన్సీ నోట్లతో ముస్తాబు చేసారు. ఈ అలంకారాలు చూడటానికి ఇట్టే ఆకట్టుకునే రీతిలో ఉన్నాయి. కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మీ అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది. ముత్యాలమ్మ ఆలయం, ముత్యాలమ్మ గుడి వీధిలోని ఏడుగంగమ్మల ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో రెండేళ్ల తరువాత భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వీరికి తగ్గట్లు ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు.

## 28న మెగా కార్నివాల్ వాక్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఈ నెల 28న మెగా కార్నివాల్ వాక్‌తో పాటు దుర్గమ్మ ఉత్సవ రథయాత్రకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో మూడు వేల మంది కళాకారులు 30 రకాల ప్రదర్శనలిస్తారు. 28నసాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు బందరు రోడ్డు లోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు సుమారు 2.8 కిలోమీటర్ల మేర రథయాత్ర సాగనుంది. రహదారి పొడవునా 30 కళారూపాలతో 250 వరకు ప్రదర్శనలిస్తారు. ఈ సమయంలో హెలికాప్టర్‌తో పూలు జల్లుతారు. దారి పొడవునా లేజర్ లైటింగ్, బాణసంచా వెలుగులు ఆకట్టుకోనున్నాయి. ఇంత మంది కళాకారులు కళారూపాలతో రథయాత్ర జరగనుండటం విజయవాడ చరిత్రలో మొదటిసారి. ఒకే కార్యక్రమంలో వెయ్యి మంది డప్పు కళాకారుల విన్యాసాల ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాక దాదాపు ఖరారైంది. మరుగున పడుతున్న మన కళలకు జవసత్వాలు తీసుకురావడమే విజయవాడ ఉత్సవ్ ధ్యేయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, విజయవాడ ఉత్సవ్ నిర్వాహక సభ్యుడు పట్టాభిరాం తెలిపారు.

# దేవుడి సొమ్మును దోచినోళ్లను శిక్షించండి

**● టిటిడి పరకామణిలో వేల కోట్ల దొంగతనం ● రవికుమార్ నుండి టిటిడి మాజీ చైర్మన్ భూమన, తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు ● సిట్‌తో దర్యాప్తు చేయించాలి ● ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో సంచలన ఆరోపణలు చేశారు. పరకామణిలో సివి రవికుమార్ 29 ఏప్రిల్ 2023న దొంగిలించిన ఘటన సీసీ ఫుటేజీ ద్వారా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారని, విచారణలో రూ.200 కోట్ల మేర భారతీయ కరెన్సీ ఇదేవిధంగా దొంగిలించాడు అన్నది నిర్ధారణ అయిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. 29 ఏప్రిల్ 2023లో పరకామణి కాంప్లెక్స్‌లో జరిగిన దొంగతనం 100 యూఎస్ డాలర్లు కంప్లైంట్‌లో వైవి సతీష్ కుమార్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దొంగతనం జరిగిన రోజే తిరుపతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని అదే కంప్లైంట్ 9 సెప్టెంబర్ 2023న లోక్ అదాలత్‌లో రాజీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దొంగతనం కేసులో రాజీ చేయడం తానెక్కడా చూడ లేదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. స్వామి వారి హుండీని వైసిపిలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. టిటిడిలో దోచుకున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు చేరాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సిట్ విచారణకు ఆదేశించాలని కోరారు. జగన్ ప్రభుత్వంలో టిటిడిలో సివి రవికుమార్ దగ్గరనుండి భూమన కరుణాకర్ రెడ్డికి ఉన్నతాధికారులుగా పనిచేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. సీబీసీఐడీ నివేదికలో టిటిడిలో గత వైసిపి పాలనలో వేలాది కోట్లు కొట్టేశారని, ఐదు సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని, దాదాపు 200 కోట్ల రూపాయలు ఆస్తులను సివి రవికుమార్ ఒక్కడే సంపాదించారని ఇంకా ఇలాంటి వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. పరకామణిలో గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవకతవకలు చేసినట్టు వారే ఒప్పుకుని స్టేట్‌మెంట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. దేవుడు సొమ్మును దోచేసిన వారందరినీ సిట్ విచారణలో దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని కోరారు.

# బాలయ్య వ్యాఖ్యలపై రగడ

**● రాజకీయ నేతల మాటల యుద్ధం ● హీరోల అభిమానుల నిరసనలు ● వివాదానికి కేంద్ర బిందువుగా హిందూపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు**



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. జగన్‌ను ఉద్దేశించి సైకోగాడు అనడం, చిరంజీవిని అవమానించారనడం ఈ కూటమి ప్రభుత్వంలో కూడా తనకు గౌరవం ఇవ్వలేదనడం ఇప్పుడు సంచలనం కలిగిస్తున్నాయి.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు సినిమా వాళ్లను అవమానపరిచారనే దానిపై మొదలైన రగడ ఇప్పుడు కూటమిలో కుంపట్లకు కారణమవుతోంది. సినిమా ఇండస్ట్రీలో విభేదాలకు మరింత ఆజ్యం పోసినట్లయింది. దీంతో వీటిని చక్కబెట్టుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఏర్పడింది. సినిమా వాళ్లు జగన్‌ను కలిసేందుకు వెళ్లినప్పుడు మొదట ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని, చిరంజీవి గట్టిగా అడగడంతో ఆయన దిగి వచ్చారని అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రస్తావించారు. అయితే బాలకృష్ణ ఈ విషయాన్ని ఖండించారు. అప్పుడెవరూ గట్టిగా అడగలేదన్నారు. అయితే చిరంజీవికి అవమానం జరిగిన మాట మాత్రం వాస్తవం అన్నారు. అయితే చిరంజీవిని అంతమాట అంటావా.. అని ఇప్పుడు మెగాస్టార్ ఫ్యాన్స్ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ మానసికస్థితి సరిగ్గా లేదంటూ వారు కొన్ని ధ్రువీకరణ పత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి తమ్ముడు నాగబాబు కుదా మనస్తాపానికి గురైనట్లు జనసేన వర్గాల సమాచారం. సినిమా ఇండస్ట్రీలో చిరంజీవి, బాలకృష్ణ మధ్య పోటీ దశాబ్దాలుగా ఉంది. ఇప్పుడు కూడా అది కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ఎఫ్‌డీసీ సమావేశానికి రూపొందించిన జాబితాలో తనను 9వ స్థానంలో ఉంచడంపైన కూడా బాలకృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి ఎలా మర్యాద ఇవ్వాలో తెలీదా అని బాలయ్య ప్రశ్నించారు. ఈ లిస్ట్ ఎవడు రెడీ చేశాడంటూ మంత్రి కందుల దుర్గేశ్‌ను అడిగినట్లు కూడా ఆయన చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. ప్రస్తుత సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇది టిడిపి, జనసేన మధ్య విభేదాలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం మరో 10-15 ఏళ్లు కొనసాగాలని అటు పవన్ కల్యాణ్, ఇటు చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాలకృష్ణ కామెంట్స్ సహజంగానే ఆ రెండు పార్టీల మధ్య విభేదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వంలో చిరంజీవి భాగస్వామి కాకపోయినా ఆయన సోదరులు పవన్ కల్యాణ్, నాగబాబు కీలకంగా ఉన్నారు. కందుల దుర్గేశ్ కూడా ఆ పార్టీకి చెందిన వ్యక్తే. ఇప్పుడు వీళ్లందరినీ బాలకృష్ణ చిక్కుల్లో పడేశారు. ఈ చిక్కుముడులను విప్పాల్సిన బాధ్యత ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై పడింది. ఈ క్రమంలో తాజాగా బాలకృష్ణ మానసిక స్థితిపై అనుమానం ఉందని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సినిమా ఫంక్షన్‌లకు 'పుచ్చుకొని' వెళ్ళినట్లు అసెంబ్లీకి వచ్చావా? అని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట తీరు, వ్యవహార శైలి దారుణంగా ఉందన్నారు. నెత్తి మీద విగ్గు, దానిమీద గాగుల్స్, జేబులో చేతులు పెట్టుకుని మాట్లాడతారా? అని ప్రశ్నించారు. మీ స్థాయి ఏంటో జనసేన వారే తేల్చి చెప్పారు. బాలకృష్ణకు బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయించాలన్నారు. ఆయన మాట తడబడుతూ మాట్లాడుతున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సోషల్ మీడియా కార్యకర్తలపై వేధింపులకు గురు చేస్తున్నారని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా హెలికాప్టర్లలో తిరుగుతుండటం బాలకృష్ణ చూడలేకపోతున్నాడు. తన బావ చంద్రబాబుతో సమానంగా పవన్ కల్యాణ్ జామర్ కార్లలో తిరుగుతుంటే తట్టుకోలేకపోతున్నాడు. పవన్‌కు చంద్రబాబు ఒంగిఒంగి సలామ్ కొడుతుంటే కుతకుతలాడిపోతున్నాడు. బాలకృష్ణ వల్ల అసెంబ్లీ గేటు దగ్గర కూడా బ్రీత్ ఎనలైజర్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆయన తప్పతాగి కళ్లనెత్తికెక్కి మాట్లాడుతున్నాడు. అసలు సైకో బాలకృష్ణ. పవన్ కల్యాణ్‌ను చూసి తట్టుకోలేని సైకో బాలకృష్ణ అంటూ పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణ స్వయంగా నాతో ఫోన్లో మాట్లాడారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా. దమ్ముంటే నువ్వు నీ తల్లిదండ్రులపై ప్రమాణం చెయ్యి.. అంటూ బాలకృష్ణకు పేర్నినాని సవాల్ చేశారు. నందమూరి తారకరామారావు, బసవతారకం ఎంత గొప్ప వ్యక్తులు. అలాంటి వారి కడుపున పుట్టిన నువ్వు ఇంతలా దిగజారిపోవడం సిగ్గుచేటు. అఖండ సినిమా కోసం బాలకృష్ణ నాకు స్వయంగా ఫోన్ చేశాడు. జగన్ మోహన్ రెడ్డితో అపాయింట్ మెంట్ ఇప్పించండి అని అడిగారు. బాలకృష్ణ ఫోన్ చేస్తే నేనే జగన్ మోహన్ రెడ్డికి విషయం చెప్పాను. వాళ్లు ఏ సాయం అడిగితే అది చేసిపెట్టమని చెప్పిన గొప్ప వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి అని పేర్ని నాని అన్నారు. వైఎస్సార్ ఎంత సాయం చేశాడో మర్చిపోయావా బాలకృష్ణ..? యావజ్జీవ శిక్ష నుంచి తప్పించుకున్న విషయం గుర్తు లేదా.. మనిషి జన్మ ఎత్తినవాడెవడైనా చేసిన సాయం మర్చిపోతాడా. జగన్‌మోహన్ రెడ్డిని కలవడం ఇష్టం లేకపోతే రావడం మానేయండి, అంతేకానీ ఎందుకు ఈ సైకో మాటలు అంటూ బాలకృష్ణపై పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పక్క వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలను టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో తిప్పికొడుతున్నారు. కొందరు బాలకృష్ణ అభిమానులు చిరంజీవి అభిమానులపై సామాజిక మాధ్యమాల్లో ఎదురుదాడి చేస్తున్నారు. రాజకీయంగాను, చలనచిత్ర రంగంలో బాలకృష్ణ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసాయి.


బీసీ ఉద్యోగుల సంఘాల నాయకులతో మంత్రి సవిత

## సివిల్ సర్వీసెస్‌కు ఉచిత కోచింగ్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్‌లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీస్ అరెస్ట్

**- ఉద్యోగాలిప్పిస్తామంటూ రూ.లక్షల్లో మోసం**



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** విజయవాడలో క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ అని చెప్పి తన పలుకుబడితో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురిని మోసం చేసి లక్షల్లో నగదుగా కాజేసిన నిందితుడిని, అతనికి సహకరించిన అతని తండ్రిని వేదాయపాలెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... న్యూ మిలటరీ కాలనీకి చెందిన తూపిలి వినోద్ కుమార్‌ను స్థానిక తెలుగు గంగ కాలనీ ఎదురుగా ఉన్న రాయల్ రెసిడెన్సిలో నివసించే దేవళ్ల సాయికృష్ణ అనే వ్యక్తి తాను విజయవాడ క్రైమ్ బ్రాంచ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పరిచయం చేసుకున్నాడు. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న వినోద్ కుమార్‌కు తన పలుకుబడితో అటవీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన వినోద్ కుమార్ పలు దఫాలుగా రూ.10 లక్షలకు పైబడి నగదు అందజేశాడు. ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో సాయికృష్ణ గురించి వాకబు చేయగా అతను పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన వ్యక్తి కాదని తెలియడంతో మోసపోయానని గ్రహించి వేదాయపాలెం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు ఈ నెల 24వ తేదీ ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన వేదయపాలెం స్టేషన్ సీఐ కే శ్రీనివాసరావు విచారణలో ఇదే తరహాలో సాయికృష్ణ పలువురిని ఉద్యోగాల పేరుతో మోసం చేసి రూ.51 లక్షలు నగదు తీసుకున్నట్లు వెల్లడైంది. సాయికృష్ణ తండ్రి తూపిలి పోలయ్య సహకారంతోనే సాయికృష్ణ ఇటువంటి మోసాలకు పాల్పడ్డాడని, మోసం ద్వారా సంపాదించిన నగదును పోలయ్య బ్యాంకు ఖాతాలో ఉంచుతూ స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులిద్దరిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి డూప్లికేట్ పోలీస్ ఐడి కార్డు, వైద్యుడి పేరుతో డూప్లికేట్ ఐడి కార్డు, పోలీస్ అధికారులు ధరించే యూనిఫామ్, సాక్సులు బ్యాడ్జీలు, బీఎండబ్ల్యూ కారు, ఒక స్కూటీ, రెండు ఖరీదైన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తక్కువ సమయంలో పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన వేదయపాలెం సిఐ కె శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసరావు ఇతర స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, నగర డి.ఎస్.పి సింధుప్రియలు అభినందించారు.

# యోగా కోసం ప్రత్యేక పరిషత్ ఏర్పాటు

**విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు**

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటు కాబోతుంది. ఈ దిశలో ఆరోగ్యశాఖలో దేశీయ వైద్య విభాగం (ఆయుష్ శాఖ) ప్రణాళికను సిద్ధం చేసింది. యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ.10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ చైర్మన్‌గా వైద్యారోగ్య శాఖ మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానళ్ల కమిటీలు ఏర్పాటవుతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌లోని యోగాధ్యయన పరిషత్‌ను ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం -2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు 2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి.



యోగాంధ్ర 2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్‌గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది. నిపుణులు అవసరమవుతారని అంచనా. సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు, పరిశోధలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలా పాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయి. ఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి. తిరుపతి కేంద్రం పరిధిలోని రాయలసీమలోని జిల్లాలున్నాయి.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.
ape-Procurement Tender Notice
Tenders are invited from APEPDCL for supply of Various types of MCCBs through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in.
GeM Tender Notice
Tenders are invited from APEPDCL for supply of 63 kVA & 25 kVA DTRs through GeM Portal. For further details please visit https://gem.gov.in/ Phone No.: 0891-2582302, 303, Email: cgm_pmm@apeasternpower.com
Advt-92
Sd/- Chief General Manager /P&MM (FAC)

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# డ్రైనేజీ సౌకర్యం లేక గ్రామాలలో ఇక్కట్లు

## - మురికి నీటితో దోమల బెడద

**ప్రభాతవార్త, చాట్రాయి :** చాట్రాయి మండలంలో అనేక గ్రామాలలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీరు బయటకు వెళ్లక రోడ్డు మీది నిల్వ ఉండటంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. మురికి నీరులోనే ప్రయాణం సాగిస్తూ దోమల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు అనేక రకాలైన వ్యాధులకు గురి అవుతున్నారు. మండలంలో ఆరుగొలనుపేట, జనార్ధనవరం, చిత్తపూరు, తుమ్మ గూడెం, పోలవరం, చీపురుగూడెం, కొత్తగూడెం, మర్లపాలెం, పోలవరం, పోతనపల్లి, చిన్నంపేట, కోటపాడు, చనుబండ, నరసింహారావు పాలెం, సోమవరం, మర్లపాలెం చాట్రాయి దాదాపుగా అన్ని పంచాయతీ పరిధిలో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఉపాధి హామీ ద్వారా కచ్చ డ్రైన్లు మంజూరు ఇవ్వాలని ఆయా గ్రామాల సర్పంచులు ఉపాధి హామీ పథకం ఏపీఓను అడిగినప్పటికీ ఎప్పటికప్పుడు అంచనాలు తయారు చేస్తున్నారని చెప్పటం తప్ప పనులు మాత్రం చేసిన దాఖలాలు లేవు. ఉపాధి హామీ పథకం ద్వారా అనేక రకాలైన పనులు చేయించుకోవచ్చు అని ఏలూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రకటనలు చేసినప్పటికీ ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని చెప్పాలి. చాట్రాయి మండలంలో దీనితో డ్రైనేజీ పనులు జరగకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటి ముందు మురికి నీరు ఉండటంవల్ల దోమల బెడద అధికమైందని దీనివల్ల జ్వరాలు, కలరా



మలేరియా డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు బోరున వినిపిస్తున్నారు. పాఠశాలకు వెళ్తున్న పిల్లలు కూడా మురికి నీటిలోనే నడిచి వెళ్లాల్సి వస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు. గ్రామాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# ఎస్ సి, ఎస్ టి, కేసులు విచారణ వేగవంతం చేయాలి: కలెక్టర్ నాగరాణి

**భీమవరం సెప్టెంబర్ 26ప్రభాతవార్త :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులకు సంబంధించి నమోదైన కేసుల విచారణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి పరిహారం చెల్లించేందుకు తహసిల్దార్లు సంబంధిత ధ్రువపత్రాలను త్వరితిగతిన పంపించాలన్నారు. 2023 – 24 సంవత్సరానికి 35 కేసులకు సంబంధించి 48 లక్షల రూపాయలు బాధితులకు పరిహారం అందించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మే,2025 నుండి ఇప్పటివరకు 11 కేసులు నమోదయ్యాయని బాధితులకు పరిహారం చెల్లించేందుకు ప్రాసెస్ జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులకు సంబంధించి కేసులు నమోదులో ఎటువంటి అలసత్వం వహించకుండా బాధితులకు సత్వర న్యాయం అందేందుకు సంబంధిత




అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, డీఎస్పీలు జై సూర్య, శ్రీ వేద, డి.విశ్వనాథ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శారదామణి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు....

- గోదావరికి పెరిగిన వరద నీరు
- మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటి ప్రవహిస్తున్న గోదావరి
- రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి
- రహదారులను చుట్టేస్తున్న వరద నీరు
- 10 లక్షలకుపైగా క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల
- ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు








**వేలేరుపాడు, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త :** గత మూడు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి క్రమేపి పెరిగింది. గోదావరి నదిలోకి కొత్తనీరు వస్తూ ఉండటంతో గోదావరికి నదికి వరద పోటెత్తుతుంది. గురువారం వరకు శాంతించిన గోదావరి శుక్రవారం ఒకరోజే 8 అడుగుల మేర ప్రవాహం పెరిగింది. ఎక్కడ చూసినా వేలేరుపాడు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రహదారులను వరద చుట్టుముట్టి కనిపిస్తుంది. శుక్రవారం మధ్యాహ్నానికే మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటడంతో భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు అధికారులు. శుక్రవారం సాయంత్రం 8 గంటలకు గోదావరి ప్రవాహం భద్రాచలం వద్ద 46 అడుగులకు చేరుకుంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి 39.10 అడుగుల వద్ద పెరుగుతూ ప్రవహిస్తుంది గోదావరి. వేలేరుపాడు మండలంలోని రుద్రమకోట, కోయిదా, కుకునూరు గ్రామాల రహదారులను వరద ముంచేత్తడంతో 20కి పైగా గ్రామాలకు రాకపోకలకు అంత:రాయం ఏర్పడింది. రైతుల పంట పొలాల్లోకి వరద నీరు చేరింది. 10లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు విడుదల చేస్తున్నట్లు సమాచారం. పునరావాస కాలనీల నుండి తిరిగివచ్చిన నిర్వాసితులకు మరల గోదావరి భయాందోళనకు గురిచేస్తుంది, నిర్వాసితులు ఆందోళనలకు గురవుతున్నారు. భయపడాల్సిన పనిలేదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు.

# శ్రీవాసవి శాంతి ధామ్‌లో మహాలక్ష్మి అలంకార దర్శనం

**పెనుగొండ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** :శరన్నవరాత్రి సమయంలో ఐదవ రోజు సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో పద్మాలంకృత హస్తాలతో, కమలములవంటి కన్నులతో, సౌందర్యంతో నిండిన రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ దర్శనాన్ని చూసిన భక్తులు ధన, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సు, అడ్డంకుల తొలగింపు, మనశ్శాంతి వంటి అనేక ఆశీర్వాదాలను పొందుతారని నమ్మకం ఉంది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తీర్థప్రసాదాలు ఈ సందర్భంలో నిర్వహించబడతాయి. ఉత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.



## పెనుగొండ మండల సొసైటీ ప్రతినిధుల హాజరుతో ఏలూరు డీసీఎంఎస్ మహాజన సభ: ఇలపర్రు, సిద్ధాంతం, నెంబరు సొసైటీ చైర్మన్లు

**పెనుగొండ సెప్టెంబర్ 26 ప్రభాత వార్త :** ఏలూరు డీసీఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మహాజన సభకు పెనుగొండ మండలం నుంచి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్లు, మెంబర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభలో మండలంలోని వివిధ సొసైటీలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఇలపర్రు సొసైటీ చైర్మన్ కేతా సత్యనారాయణ (సత్తిబాబు), సిద్ధాంతం సొసైటీ చైర్మన్ కొవ్వూరు శ్రీరామ్మూర్తి, నెంబరు సొసైటీ మెంబరు వెన్నపు వెంకటేశ్వరరావులు, డిసిసిబి చైర్మన్ మరియు ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి, అభినందనలు తెలిపారు. చైర్మన్లు తమ మండలానికి మరింత అభివృద్ధి సాధించేందుకు సహకారం అందించాలని కోరారు.



# సిద్ధాంతం దేవి సెంటర్‌లో శుక్రవారం కుంకుమ పూజలతో భక్తి శ్రద్ధల సందడి

**పెనుగొండ సెప్టెంబర్ 26 ప్రభాత వార్త :** సిద్ధాంతం స్థానిక దేవి సెంటర్‌లో శుక్రవారం జరిగిన కుంకుమ పూజలకు మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. శుక్రవారం ప్రత్యేకమైన రోజు కావడంతో, ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, చేతిలో పూజా సామాగ్రితో అమ్మవారి సన్నిధిలో నెమ్మదిగా కదులుతూ, కుంకుమను అర్పిస్తూ తమ కోరికల తీర్చేందుకు ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాలు మంత్రోచ్చారణలతో, పూజా ఘంట్టాలతో పవిత్రంగా మారాయి. పూజ అనంతరం తీర్థప్రసాదం పంపిణీ జరిగింది. కొందరు భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొనగా, మరికొందరు ప్రత్యేకంగా దీపారాధనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సహకారం అందిస్తూ, పూజా కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తమ అనుభూతులను పంచుకుంటూ, "అమ్మవారి కుంకుమ పూజలో పాల్గొనడం వల్ల మనశ్శాంతి కలుగుతుంది, కోరికలు తీరతాయి" అని తెలిపారు.

# 15 రోజులకు ఒకసారి అవగాహన సదస్సులు

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త):** జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగు ( ఏపిసియన్ యఫ్ ) ప్రకృతి వ్యవసాయంపై జాతీయ లక్ష్యం జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో 2022- 23 లో 47,639 మంది రైతులు 50,487 ఏకరాలు, 2023-24 లో 53,664 మంది రైతులు 59,784 ఏకరాలు, 2024-25 లో 54,696 మంది రైతులు 54,817 ఏకరాలు, 2025-26 లో 59,325 మంది రైతులు 58,112 ఏకరాలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని జిల్లా ప్రాజెక్టు మేనేజరు ( పకృతి వ్యవసాయం), జిల్లా కలెక్టరుకు వివరించారు. జిల్లా కలెక్టరు స్పందిస్తూ 2024- 25 సాగు తగ్గటంపై అసహనం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం సాగు పెరిగే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధన చేయాలనీ ఆదేశించారు. జిల్లా సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఏలూరు జిల్లాను మొదటి లేక రెండవ స్థానంలో నిలిచేలా విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. జిల్లాలో పకృతి వ్యవసాయం ఏలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపడతానని, అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. జిల్లాలో 58 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగుచేస్తున్నారని తెలిపారు. కషాయాలు వాడుతూ పురుగుల మందులు వాడకం తగ్గించడం శుభ పరిణామం తెలిపారు. 59,325 మంది రైతులు పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చు తగ్గించు కోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, రైతులు అధిక లాభాలు సంపాదించవచ్చున్న విషయాన్నీ రైతులకు తెలియజేసి, మరింతమంది రైతులు ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. డిపియం మరియు పకృతి వ్యవసాయ సహాయకులు మొత్తం ఏడు మంది 2026 సెప్టెంబరు ఖరీఫ్ నాటికి ఏడు గ్రామాలను పకృతి వ్యవసాయ గ్రామాలుగా ప్రకటించాలని, మిగతా గ్రామాల రైతులకు స్ఫూర్తి, జిల్లా పకృతి వ్యవసాయ ప్రగతి మరింత మెరుగు పడుతుందని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్.హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.సంతోష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డియంఐవో యస్.రామ్మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.బి.ప్రసాద రావు, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్, డాట్ శాస్త్రవేత్త డా.కె.ఫణికుమార్, రైతులు, ప్రకృతి వ్యవసాయ సహాయకులు, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేరుపాలెం నార్త్ గ్రామంలో సామూహిక కుంకుమ పూజలు

**మొగల్తూరు సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త):** పేరుపాలెం నార్త్ గ్రామం రజకుల వారి పేటలో వేంచేసియున్న శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు ఐదవ రోజు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మహిళా భక్తులు సమీపంలో గల సముద్రానికి వెళ్లి అక్కడ నుండి 54 కళాశలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరి ఉత్సవ శ్రీ కనకదుర్గమ్మ వారికి ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన పేరుపాలెం సాయిబాబా నాగమహాలక్ష్మి దంపతులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో సామూహిక లక్ష కుంకుమార్చన జరిపారు. శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.



# మైనర్ బాలికపై అత్యాచారం దారుణం: ఐద్వా జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ

**మొగల్తూరు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** మొగల్తూరులో కోణాల జాన్ బాబు ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేయడం బాధాకరమని అఖిలభారత మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ అన్నారు నరసాపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బాలికను పరామర్శించారు వారి తల్లిదండ్రులను ఓదార్చారు ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా బాలికలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు మహిళలపై అత్యాచారాలు అగస్యాలు చేయడానికి వయసుతో సంబంధం లేదని మానవ మృగాలు రెచ్చిపోతున్నాడు దోషిని కఠినంగా శిక్షించాలని బాలికదే నిరుపేద పూరిగుడుసు అయినందున వారి కుటుంబం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు బాలిక విషయంలో డాక్టర్లు పోలీసు వారు మానవత దృక్పథంతో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో బాలిక కుటుంబానికి సంఘీభావంగా వైసీపీ నాయకులు కనుమూరి ఆంజనేయులు రాజు రేవు నారాయణ రాజు తన్నేడి గిరి లింగం ఏసుబాబు పడవల సత్యనారాయణ కొండ ఆదాము డొల్ల రత్నంరాజు కైలా సుబ్బారావు బొత్తుల వెంకటరావు ప్రజా సంఘాల నాయకులు ఎడ్ల చిట్టిబాబు కొత్తపల్లి నాగరాజు గొడుగు శ్రీనివాస్ వీరా పాండురంగారావు మహిళలు మోకా విజయ కొండ చిట్టి మరియ నక్క కౌసల్య ఇంకేటి సువార్త కొండ ఉమా కే ఉష తదితరులు పాల్గొన్నారు



# ఔషధ మొక్కల పెంపకంతో జీవనోపాధి

**ఆగిరిపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** ఔషధ మొక్కల పెంపకంతో సహజ సిద్ధమైన ఆరోగ్యంతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధించి జీవనోపాధి పొందుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర మెడిసినల్ మరియు ఆరోమేటిక్ ప్లాంట్స్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పోతవరపాడు గ్రామంలో గల గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆవరణలో జరిగిన "ఔషధ మొక్కల పెంపకం – ప్రజాభాగస్వామ్యం – జీవనోపాధి అవకాశాలు" అను అంశంపై రాష్ట్ర రాష్ట్ర మెడిసినల్ మరియు ఆరోమేటిక్ ప్లాంట్స్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుస్థిర విధానం ద్వారా ఔషద మొక్కల పెంపకంలో స్థానిక ప్రజలను, రైతులను, స్వశక్తి సంఘాలను భాగస్వామ్యులను చేయడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, ఔషద మొక్కల పెంపకం వలన ఆరోగ్య భద్రత, సుస్థిర పర్యావరణ పరిరక్షణతో పాటు జీవనోపాధి అవకాశలను మెరుగు పరచుకోవచ్చాన్నారు. అంతేకాక ప్రకృతి సమతుల్యత, జీవ వైవిధ్యాన్ని కాపాడవచ్చున్నారు. బోటనీ ప్రొఫెసర్ డా.జి. రమేష్ మాట్లాడుతూ ఔషద మొక్కల శాస్త్రీయ అవగాహన, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ అధ్యక్షత వహించగా, మెడిసినల్ ప్లాంట్స్ కన్సల్టెంట్ ఎం. విజయ్ కుమార్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు



# ప్రభుత్వ కార్యాలయాల్లో మోడీ చిత్రపటాలు

**ఆగిరివల్లి సెప్టెంబర్ 26ప్రభాతవార్త :**ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి మోడీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వ అధికారులను గురువారం కలవడం జరిగింది. మండల భాజపా అధ్యక్షుడు సంగా రంగారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జలసూత్రం శేషగిరి రావు, మొగతాటి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు రెడ్డి రామారావు, నరసింగపాలెం పిఎసిఎస్ చైర్మన్ పొన్నం రామచంద్ర రావు, కొవ్వలి బాబూరావు, డి నాగరాజు, సొంగా దీనరాజు, వేణుగోపాల్ రెడ్డి తదితరులుఆగిరిపల్లి తహసిల్దారీ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ. శుభశేఖర్ ను కలిసి ప్రధాని మోడీ చిత్రపటాన్ని ఉంచవలసిందిగా సూచించగా, వారు ఆమోదించారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.ఆర్.కె. రంగారావు తెలిపారు.



# కేవిఎస్ ట్రస్ట్ సేవలు అభినందనీయం..

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్





ఏలూరు, ప్రభాతవార్త : ఏలూరు పట్టణంలోని వైఎమ్ హెచ్ఏ హాలులో శుక్రవారం సాయంత్రం జరిగిన కెవి సత్యనారాయణ ప్రతిభా పురస్కార ప్రధానహొ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు పాల్గొన్నారు. హిందూ యువజన సంఘం, కెవిఎస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. ప్రముఖ మేలట్టూరు భాగవత మేళ కళాకారులు శ్రీ ఎస్ నాగరాజన్ , ఎస్ అరవింద్ సుబ్రమణ్యంలకుహొ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేతుల మీదుగా కెవి సత్యనారాయణ ప్రతిభా పురస్కారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..హొ కళలకు, కళాకారులకు ఆదరణ తగ్గిపోతున్న ఈరోజుల్లో కెవి సత్యనారాయణ గారి పేరుతో ట్రస్టు నెలకొల్పి, కళాకారులను గౌరవించే కార్యక్రమం చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, బీజేపీ నేత తపనా చౌదరి, జనసేన నేత రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అర్హతను బట్టి రైతులకు రుణాలు మంజూరు: చైర్ పర్సన్ ముత్యాలరావు

**మొగల్తూరు సెప్టెంబర్ 26** :(ప్రభాతవార్త) సంఘ పరిధిలో రైతులకు కొత్త రుణాలు మంజూరు చేస్తున్నామని పేరుపాలెం సొసైటీ చైర్పర్సన్ కొవురు ముత్యాలరావు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం పేరుపాలెం సొసైటీ కార్యాలయం నందు ఆయన అధ్యక్షతన జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. సంఘ పరిధిలో రైతులకు ఒక ఎకరమునకు 8 లక్షలు రుణాలు అర్హతను బట్టి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సంఘ పరిధిలో దీర్ఘకాలిక బకాయిలు వసూలు చేసేందుకు సంఘ పరిధిలో పెద్దలు రైతులు సభ్యులు సంపూర్ణ సహకారం అందించాలని ముత్యాలరావు కోరారు. సంఘానికి సొంత భవనం నిర్మాణానికి పెద్దలందరూ కలిసి సహకరించాలని ఆయన కోరారు.సంఘ సీఈవో మేళం వెంకట సుబ్రహ్మణ్యం (పాణి) సభ్యుల సమక్షంలో సంఘ ఆడిట్ రిపోర్టు మరియు జమ ఖర్చులును సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో సంఘ డైరెక్టర్లు అందే సత్యనారాయణ, మండ నాగ సత్యనారాయణ, పెద్దలు మేళం సూర్య ప్రకాష్ రావు, కటికల సూర్యరావు, బర్రె సీతారామరాజు, సత్తినేని త్రిమూర్తులు, సత్తినేని సిద్ధు సాయి బాబా, కొండా వెంకట సూర్యనారాయణ, సంఘ సభ్యులు అధికంగా పాల్గొన్నారు.

# గణపవరంలో ఆరోగ్య శిబిరం



అత్తిలి / గణపవరం – సెప్టెంబర్ 26 ( ప్రభాత వార్త ):గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం 3 సచివాలయం నందు స్వస్థ నారి శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ కే . ఓంకార్ నాథ్ ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించారు. జనసేన మండల నాయకులు తోట శ్రీను పాల్గొని మాట్లాడుతూ మహిళల ఆరోగ్యము పై వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన, కల్పిస్తున్నారని చికిత్స ,పరీక్షలు, ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారిడాక్టర్.పి. కిరణ్మయి 30 సంవత్సరములు పైబడిన స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యులు సలహాలు మేరకు వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని కోరారు. గణపవరం గ్రామ సర్పంచ్ మురా అలంకారం, జనసేన పట్టణ నాయకులు వీరంకి శ్రీనివాస్, ,బీజేపీ నాయకులు ఆదపురెడ్డి సీతయ్య, కన్వీనర్ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు. 238 మందిని పరీక్షించి మందులు అందజేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, సీ.పద్మజ,ఎం. బాల మురళికృష్ణ, జి.కృష్ణంరాజు ఎం. యోహాను ,ఎం.నల్లయ్య పాల్గొన్నారు.

# మహాలక్ష్మిగా కామక్షి అమ్మవారు.



అత్తిలి – సెప్టెంబర్ 26( ప్రభాత వార్త ):తణుకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో గల కామాక్షి అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారి అలంకరణలు తమిరి రామకృష్ణ భవాని సహకారం తో నిర్వహిస్తున్నారు. పూజ అనంతరం ప్రసాద వితరణ జరిపారు. పట్టణ అధ్యక్షులు నాగుమల్లి సాంబశివరావు మాట్లాడుతూ భక్తులు కుంకుమ పూజలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తమిరి శ్రీనివాస్ దంపతులు,స్వర్ణకార సంఘ పట్టణ అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కోరుమిల్లి సుబ్బారావు, బొల్లోజు మల్లికార్జున రావు, పొడుగు సత్యనారాయణ దంపతులు, తమిరి శివ, నాగమల్లి గణేష్ భవాని తదితర ఆలయ ధర్మకర్తలు స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఐశ్వర్య దుర్గకు ప్రత్యేక పూజలు.



అత్తిలి– సెప్టెంబర్ 26( ప్రభాత వార్త): అత్తిలి రామన్నపేటలో గల ఐశ్వర్య దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. ఆలయ అర్చకులు చే బోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకత హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధనలక్ష్మిగా కనకదుర్గమ్మ.



అత్తిలి –సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త): అత్తిలిలోని పోలేరమ్మ గుడి వద్ద గల కనకదుర్గ భవాని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గల కనకదుర్గమ్మ థియేటర్ వద్ద అమ్మవారి తలాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పంపిణీ సులభతరం చెయ్యాలి

ఏలూరు –సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త):జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఉచిత ఇసుక పంపిణీ విధానం ద్వారా ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సులభతరంగా అందేలా చూడాలన్నారు. గోదావరి నదీ ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఏలూరు జిల్లాలో పోలవరం, కుక్కునూరు మండలాలలో నది గర్భంలో ఉన్న ఇసుకను వెలికితీసే ప్రక్రియను అక్టోబరు 15వ తేదీ వరకు రాష్ట్రం ప్రభుత్వం నిలుపుదల చేసిందని, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అయిదు ఇసుక నిల్వ కేంద్రాలు అయిన కైకలూరు మండలం చావలిపాడు, ఉంగుటూరు మండలం చేబ్రోలు, చింతలపూడి మండలం చింతలపూడి, నూజివీడు మండలం మీర్జాపురం, ఏలూరు మండలం చోదిమెళ్ళలో ఈ రోజు వరకు సుమారు 32 వేల మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వ ఉందని తెలిపారు. ప్రజలకు ఇసుక పంపిణీలో అవకతవకలకు పాల్పడినా, ఏటువంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక నిల్వలు, సరఫరా విధానం, బుకింగు ప్రక్రియ, ఇతర అంశాలు అందరికీ తెలిసేలా ఇసుక నిల్వ కేంద్రాలు వద్ద డిస్ ప్లే, ఆన్లైన్ ద్వారా డిస్ ప్లే చెయ్యాలన్నారు. సరిహద్దులలో ఏడు చెక్ పోస్టులు సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసి, రెవెన్యూ, మైన్స్, పోలీసు అధికారులు, సిబ్బంది 24/7 షిఫ్టులు ప్రకారం విధులు నిర్వహించాలని, షిఫ్టులు జాబు చార్ట్, ఫోన్ నెంబర్లు సహా అన్ని వివరాలతో జిల్లా కార్యాలయంకు నివేదిక పంపించాలన్నారు. బుకింగు కేంద్రంలోని రశీదు పుస్తకాలు, స్టాకు రిజిస్టర్లను, కంప్యూటరు డేటాను క్రమం తప్పకుండా తనిఖీలు చేసి ప్రతి రోజు పూర్తి నివేదిక సాయంత్రానికి జిల్లా కార్యాలయంకు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, మైన్స్ డిడి జి. పాపారావు, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు, జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి జి.త్రినాథబాబు, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల లక్ష్యం 1 లక్ష కోట్లు

## -ఆక్వా రైతు ప్రయోజనాలే ప్రభుత్వ ధ్యేయం

**భీమవరం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** :భారతదేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారుల సంఘం (సీఫుడ్ ఎక్స్పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా – ) స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తాను పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆక్వా రైతునని, ఈ రొయ్యల పెంపకంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశానని అని పరిశ్రమతో తన అనుబంధాన్ని తెలియజేశారు. ఈ ?ఆర్థిక సంవత్సరం 2024-25లో భారతదేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 7.45 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా మత్స్య రంగం యొక్క మొత్తం విలువ గొలుసును ఆధునీకరించి, ఎగుమతులను 1 లక్ష కోట్ల లక్ష్యానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ?పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను తానుఎస్ ఇ ఎ ఐ అధ్యక్షులు పవన్ కుమార్ తో కలిసి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకువెళ్ళానని, వాణిజ్య మంత్రి కూడా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని శ్రీనివాస వర్మ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఆక్వా రైతుకు అండగా నిలబడుతుందని, "రైతు ప్రయోజనం కాపాడటంలో రాజీ పడకూడదు అని మోదీ గారు స్పష్టం చేశారని ఆయన పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ లో శాస్త్రీయ పద్ధతులను




అవలంబించిన చిన్నరైతుల నుండి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఆధునిక ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా తన సహజ ప్రయోజనాన్ని ప్రపంచ నాయకత్వంగా ఎలా మార్చుకుందో చూపింది అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. భారతీయ సముద్ర ఉత్పత్తుల ఎగుమతి రంగం ప్రపంచ నాణ్యతా ప్రమాణాలకు తగిన విధంగా తమ సామర్థ్యాన్ని నిరూపించిందని ఆయన అభినందించారు. భవిష్యత్తులో, వినియోగదారులు కోరుకుంటున్న సురక్షితమైన, స్థిరమైన మరియు గుర్తించదగిన ఉత్పత్తులపై SEAI దృష్టి సారించి, దేశ ఆక్వా పర్యావరణ వ్యవస్థను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని శ్రీనివాస వర్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పవర్, కొత్త, పునరుత్పాదక శక్తి సహాయమంత్రి శ్రీపాద్ నాయక్, స్పెషల్ సెక్రటరీ %ఱ% కామర్స్ సెక్రటరీ (డిజిగ్నేట్) రాజేష్ అగర్వాల్, ఎస్ ఇ ఎ ఐ అధ్యక్షులు పవన్ కుమార్, పూర్వ అధ్యక్షులు జగదీష్ , సెక్రటరీ జనరల్ డా. కె.ఎన్. రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.
?

# జి ఎస్ టి తగ్గింపు పై ప్రచారం చేయాలి.



భీమవరం సెప్టెంబరు 26ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై నెల రోజుల సెలబ్రేషన్స్ కార్యక్రమం, సీజనల్ కండిషన్స్, పిఎం సూర్యఘర్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్, విండ్ ప్రాజెక్టులకు భూ సంబంధిత అంశాలపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు జిఎస్టీ ప్రచారానికి సంబంధించి నెలరోజుల కార్యక్రమం వివరాలను చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏలూరు డివిజన్ వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ శ్రీ, భీమవరం, తణుకు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం సర్కిల్స్ కు చెందిన జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు వి.కేదారేశ్వర రావు, కె.వి. శ్రీనివాసరావు, డి.సాంబశివరావు డి.పి కిరణ్ కుమార్, హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.అప్పారావు, ఐ సి డి ఎస్ పి డి శ్రీలక్ష్మి, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతనం పండుగ సెలవులు అమలు చేయాలి

నర్సాపురం, సెప్టెంబర్ 26:–ఆర్టీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం పండుగ సెలవులు అమలు చేయాలని కాంట్రాక్ట్స్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె, తులసిరావు డిమాండ్ చేశారు, శుక్రవారం నాడు స్థానిక మీరా భవనంలో ఆర్టీసీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమావేశం జరిగింది, ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా తులసి రావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయినా ఆర్టీసీలో అనేక ఏళ్లగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలనీ, కనీస వేతనం 26 వేల రూపాయిల జీతాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు, స్లిప్పర్స్ మెకానిక్ వర్కుకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు, కాంట్రాక్టర్స్ కనీస వేతనాలు ఇవ్వకుండా ఏ దింపులు గురిచేయడం జరుగుతుందన్నారు, అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని కోరారు, కార్మికులందరికీ పిఎఫ్ , ఈఎస్ఐ అమలు చేయాలన్నారు, అనంతరం ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఫ్ జిల్లా అధ్యక్షులు నలబాల శ్రీనివాసుడు మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపోలో అనేక విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు

## పంట నమోదు 95% పూర్తి,

### మండల వ్యవసాయ అధికారి దేవీ స్వరూప,

పెనుమంట్ర ప్రభాతవార్త : మండలంలో అన్నిరైతు సేవా కేంద్రం పరిధిలో పంట నమోదు 95% పూర్తిచేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి దేవి స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఈ కేవైసీ పూర్తిచేసుకోవాలని అన్నారు. అలాగే వ్యవసాయ యంత్రపరికరాలకు సంబంధించి ఎఫ్ఎం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో ఎవరెవరికి ఏయే యంత్ర పరికరాలు ఉన్నాయో రైతులందరూ రైతుసేవ కేంద్రాలకు వద్ద నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## జయీా భవ .. విజయీా భవ .. ద్విజయీా భవ ..అంటూ దసరా శోభాయాత్ర

భీమవరం సెప్టెంబర్ 26ప్రభాతవార్త : జయీా భవ .. విజయీా భవ .. ద్విజయీా భవ .. లోకసమ్మాస్తా సుఖినోభవన్తు నినాదాలతో దసరా పద్యాలతో విజయీా భవ యాత్ర శోభాయమానంగా సాగింది. భీమవరం వీరమ్మ పార్క్ సెంటర్ లోని భోగలింగేశ్వర స్వామి ఆలయం నుంచి శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దసరా విజయీాభవ శోభాయాత్ర నిర్వహించారు.

# అంతా చెత్త మయం! అంతిమ సంస్కారానికి జాగా ఏది?

## జాలెం చిన్న



పెనుమంట్ర–ప్రభాతవార్త,:మండలంలోని నెగ్గిపూడి స్మశాన వాటికలో మృతదేహాన్ని పూడ్చి పెట్టడానికి వీలు లేకుండా డంపింగ్ యార్డ్ చెత్తతో ఆక్రమించకపోయిందని గ్రామ నివాసి జాలెం చిన్న అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో గల దళితుల స్మశాన వాటిక కొండలను తలపించే విధంగా (డంపింగ్ యార్డ్) దుర్గంధంతో" కూడిన చెత్తాచెదారంతో నిండి పోయిందని అన్నారు. నెగ్గిపూడి దళితపేటలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేయడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఎవరైనా మృతి చెందితే మృతదేహాన్ని పూడ్చి పెట్టడానికి వీలు లేకుండా చెత్త అడ్డుగా ఉంటుందన్నారు. అలాగే దళిత పేటలో వర్షాలు వస్తే నీళ్లు వెళ్లే మార్గం లేదు ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు. నాయకులకు. అధికారులకు. తెలియజేసామని తెలిపారు. నెగ్గిపూడి గ్రామపంచాయతీ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినత పత్రాన్ని ఆయన అందించారు. అనంతరం కార్యదర్శితో చిన్న మాట్లాడుతూ మాకు కేటాయించిన స్మశాన వాటికను ప్రభుత్వ నిధులతో " చుట్టూ ప్రహరీ గోడను భద్రతతో కూడిన గేటును నిర్మించాలని కోరారు.

# నందమూరి బాలకృష్ణ ఓ మానసిక రోగి,

## కర్రి గౌరీ సుభాషిణి



పెనుమంట్ర–ప్రభాతవార్త :అసెంబ్లీలో మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని "సైకో గాడు" అంటూ వ్యాఖ్యానించిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓ మానసిక రోగి అని రాష్ట్ర వైసీపీ మహిళా నాయకురాలు, స్థానిక జెడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక మానసిక రోగిగా సర్టిఫికెట్ పొందిన బాలకృష్ణ నేడు చట్టసభ సాక్షిగా తాను యావత్ ప్రపంచానికి ఒక నిజమైన మానసిక రోగిగా నిరూపించుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 40 శాతం ఓటు బ్యాంకు కలిగిన ఒకే ఒక్క పార్టీగా వైసిపి నాయకుడిగా ప్రజల మన్ననలను పొందిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సైకో గాడు అని విమర్శించడం అతనిలో ఉన్నటువంటి సైకో లక్షణాలు బయటపడినట్టు ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డిని మాత్రమే కాకుండా సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ హీరో చిరంజీవిని కూడా చులకన చేస్తూ మాట్లాడడం అతనికి ఉన్న మానసిక పరిస్థితి అర్థం అవుతుందన్నారు. బాలకృష్ణ మాట్లాడే తీరు విధానం చూస్తే అప్పుడు డాక్టర్లు సర్టిఫై చేసింది నిజమేనని తెలుస్తుందని అన్నారు. ఇలాంటి వ్యక్తుల నుండి శాసన సభ గౌరవాన్ని, శాసన సభ్యుల విలువలను కాపాడాలని, భవిష్యత్తులో అతను పోటీ చేయడానికి అనర్హుడుగా సర్టిఫికెట్ ఆధారం చేసుకొని ప్రకటించాలని సుభాషిణి డిమాండ్ చేశారు.

## నిత్య రచన చైతన్య మూర్తి రచన శైలికి స్ఫూర్తి చిలకమర్తి



భీమవరం సెప్టెంబర్ 26ప్రభాతవార్త : తెలుగునాట ఆధునిక భావ వికాసానికి పట్టుగొమ్మలుగా నిలిచిన మహామహులలో చిలకమర్తి లక్ష్మీ నరసింహం ఒకరని రచయిత కలిగోట్ల గోపాలశర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు అన్నారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణవాది, విద్యావేత్త చిలకమర్తి లక్ష్మీ నరసింహం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నిత్య రచన చైతన్య మూర్తి రచన శైలికి స్ఫూర్తి చిలకమర్తి అని, ఇటువంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజెప్పాలన్నారు. చిలకమర్తి నవలలు సమాజంలో ఉన్న అన్యాయాలను, స్త్రీలపై జరుగుతున్న హింసలను ప్రతిబింబిస్తాయని, 22 ఏళ్ల వయసులో ఆయన రచించిన 'గయోపాఖ్యానం' నాటకం ప్రతులు లక్షకు పైబడి అమ్ముడుపోవటం తెలుగు సాహిత్య చరిత్రలో కనీవినీ ఎరగని విషయమన్నారు. ఈ నాటకంలో టంగుటూరి ప్రకాశం పంతులు అర్జునుడి వేషం వేసేవారని అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ కే చాన్ భాషా, అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ అటు దేశభక్తి%ా% ఇటు సాహిత్య సృష్టి చిలకమర్తి లక్ష్మీ నరసింహం అని, చిలకమర్తి ఆంధ్ర మిల్టన్ గా పిలవబడ్డారని, ఆయన రచనలు యుగాంతం వరకు నిలిచిపోతయని అన్నారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, విజ్జురోతి రాఘవులు, కొండ్రు శ్రీనివాస్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం వ్యవసాయ గిడ్డంగులు నిర్మించండి

**- ప్రభుత్వాలు మారుతున్నా మారని రైతు దుస్థితి**

**- సహకార సంఘాల ద్వారా నిర్మాణం చేయండి**

**- స్థల సేకరణ జరిగి 17 ఏళ్లు పూర్తి**



ప్రభాతవార్త చాట్రాయి :మండల కేంద్రమైన చాట్రాయిలో వ్యవసాయ గిడ్డంగులు ఏర్పాటు చేయాలని సుమారు 20 ఏళుగా ఎదురు చూస్తున్నప్పటికీ రైతుల కల నేటికి నెరవేరలేదు.గతంలోఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు తిరువూరు నియోజకవర్గంలో చాట్రాయి మండలం ఉండగా తిరువూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడిగా చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామానికి చెందిన దేశిరెడ్డి రాఘవరెడ్డి 2006లో చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవి రెండు తఫాలుగా సుమారు ఆరు సంవత్సరాల పాటు బాధ్యతలు చేపట్టినప్పటికీ రైతులు ఆశలు నెరవేరలేదు. 2008లో చాట్రాయి నుండి నరసాపురం వెళ్లే దారిలో గ్యాస్ కంపెనీ ఎదురుగా స్థలాన్ని సేకరించినప్పటికీ గిడ్డంగుల నిర్మాణంలో జాప్యం జరగడంతో నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. రైతులకు ఉపయోగపడేందుకు వ్యవసాయ గిడ్డంగులు ఈ ప్రాంతంలో అవసరమైనప్పటికీ పట్టించుకునే నాథుడే లేరని రైతులు విలపిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల అకాల వర్షాలు సంభవించడం రైతు పంట చేతికి వచ్చిన తర్వాత వంట తడిసి రైతు నష్టపోతున్నప్పటికీ పాలకులు మాత్రం నిద్రమత్తు వీడటం లేదు. గిడ్డంగులు ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీ వ్యాపారులు వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని రైతు వద్ద తక్కువ ధరకు వంటను కొనుగోలు చేయడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు.అదే గిడ్డంగులు ఉంటే రైతులు గిడ్డంగులలో రైతు పండించిన పంట నిల్వ ఉంచుకొని ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశాలు ఉన్నాయి. రైతులకు ఉపయోగపడే ఈ గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమం పై ఏ ప్రభుత్వము పట్టించుకోకపోవడం రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘాల ద్వారా గిడ్డంగుల నిర్మాణం చేసుకునేందుకు అవకాశం ఉందని డిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురాం ఇటీవల కేడీసీసీ బ్యాంకు నూతన భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన సమయంలో స్పష్టంగా చెప్పారు. గిడ్డంగుల నిర్మాణానికి నాబార్డ్ నుండి రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి మంత్రిగా బాధ్యతలు చేపట్టి పనులు చురుగ్గా చేస్తున్నందున గతంలో సేకరించిన భూమి పై విచారణ జరిపించి గిడ్డంగుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని రైతులు కోరుతున్నారు.

# మహిళల ఖాతాల్లోకి నేరుగా రూ.10 వేలు

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్‌యోజన ప్రారంభించిన ప్రధాని మోడీ

**పాట్నా,సెప్టెంబరు 26:** బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్



ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, కోటికి పైగా 'జీవికా దీదీ'లతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



## భారత్- అమెరికా మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం

### యుఎస్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ చర్చలు

### సానుకూల స్పందన వచ్చిందని సంకేతాలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** భారత్ – అమెరికా మధ్య సుంకాల ప్రతిష్టంభనకు తెరదించి, సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం జరిగేలా ఇరుదేశాలు చర్చలు ప్రారంభించాయి. ఇటీవల న్యూఢిల్లీకి వచ్చిన అమెరికా ప్రతినిధి బృందం భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. తాజాగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూఎస్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారుల ప్రతినిధి బృందంతో చర్చలు జరిపారు. ద్వైపాక్షిక ఒప్పందంలోని వివిధ అంశాలపై అభిప్రాయా లను మార్పిడి చేసుకున్నాయి. రెండు దేశాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడానికి పరస్పరం అంగీకరించినట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ద్వైపాక్షిక సమస్యలపై అమెరికాలో చర్చలు జరిగాయి. వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ అయి, వివిధ అంశాలపై చర్చలు జరిపింది. ఒప్పందంకు సంబంధించి ఇరువైపులా అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించే లక్ష్యంగా చర్చలు కొనసాగాయి అని పేర్కొంది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై యూఎస్ వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియా గోర్‌తో పీయూష్ గోయెల్ సమావేశమయ్యారు. 'ఒప్పందంలోని వివిధ అంశాలపై ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ఒప్పందం రూపురేఖలపై ఇరుపక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి. పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించాలని నిర్ణయించాయి' అని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశాల్లో సానుకూల స్పందన అభించిందని పేర్కొంది.

## రాహుల్ అమెరికా ప్రసంగ వివాదం
## కాంగ్రెస్ అగ్రనేతకు హైకోర్టులో చుక్కెదురు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. తన వ్యాఖ్యలపై దర్యాప్తుకు వారణాసి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై విచారణకు మార్గం సుగమమయింది. గతేడాది అమెరికా పర్యటనలో ఓ వర్గాన్ని ఉద్దేశించి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై వారణాసి ప్రత్యేక కోర్టు రివిజన్‌పిటిషన్‌ను స్వీకరించింది. దీనిని సవాల్‌చేస్తూ రాహుల్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం దానిని తోసిపుచ్చింది. అమెరికా పర్యటనలో భాగంగా గతేడాది వర్జీనియాలో భారతీయ సంతతి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ కొన్ని వర్గాలు,భాషలు, మతాలను ఆర్‌ఎస్‌ఎస్ అభద్రతాభావానికి గురిచేస్తుందని ఆరోపించారు. ఇలా భారత్‌లో మత స్వేచ్ఛపైనే పోరాటం జరుగుతుందని, రాజకీయ గురించి కాదన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు బదులిస్తూముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా? వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా?అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకు ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. ఈ వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా తప్పుపట్టింది.

## టాయిలెట్‌లో 40 మంది బాలికల నిర్బంధం

### యుపిలోని ఓ మదర్సాలో ఘటన వెలుగులోకి

**బహ్రెచ్, సెప్టెంబరు 26:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రెచ్‌లో అనుమతిలేని ఓ మదర్సాలో టాయిలెట్‌లో 40 బాలికలను నిర్బంధించిన ఘటన వెలుగుచూసింది. బాధితులంతా 9-14 ఏళ్ల లోపు వారే. మదర్సాపై నిత్యం ఫిర్యాదులు వస్తుండడంతో పయాగ్‌పూర్ సబ్‌డివిజనల్ మెజిస్ట్రేట్ (ఎస్‌డీఎం) అశ్విని కుమార్ పాండే పోలీసుల బందోబస్తు మధ్య తనిఖీలు నిర్వహించారు. పయాగ్‌పూర్ మండలంలోని పహల్వారా గ్రామంలో మూడంతస్థుల భవనంలో నిర్వహిస్తున్న మదర్సాకు ఎలాంటి అనుమతి లేవని గుర్తించారు.

టాయిలెట్లకు తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన మహిళా పోలీసులు బలవంతంగా వాటిని తెరిచిచూడగా, బాలికలను బంధించిన విషయం వెలుగు చూసింది. ఆ మదర్సాపై ఎస్‌డీఎం ఆరా తీయగా, మూడేళ్ల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహి స్తున్నట్లు తేలింది.

బాలికలను స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు చెందిన పునరావాస కేంద్రానికి తరలించారు. మదర్సాపై సమగ్ర దర్యాప్తునకు ఆదే శించారు. అటు పోలీసులు మదర్సా నిర్వాహ కులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## లాకప్ డెత్ కేసు: నలుగురు పోలీసులకు 11యేళ్లు జైలు

**మరో ఇద్దరు సిఐ, ఎస్ఐల సస్పెన్షన్**

**మద్రాసు హైకోర్టు బెంచ్ సంచలన తీర్పు**

**డాక్టర్ల మెడికల్ రిపోర్టులపై మండిపాటు**

**శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**మదురై, సెప్టెంబరు 26:** ఓ లాకప్ డెత్ కేసులో నలుగురు తమిళనాడు పోలీసులకు మదురై హైకోర్టు ధర్మాసనం కోర్టు 11 ఏళ్ల జైలు శిక్ష విధించింది. శిక్ష పడిన వారిలో ఇన్‌స్పెక్టర్ అలెక్స్ రాజ్, కానిస్టేబుళ్లు సతీష్, రవి, రవి చంద్రన్‌లకు ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను తుడిచేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై ఇన్‌స్పెక్టర్ ప్రేమచంద్రన్, సబ్‌ఇన్‌స్పెక్టర్ కన్నన్, మరో ఇన్‌స్పెక్టర్ అరుణాచలంపై కొత్తగా చార్జిషీట్ దాఖలు చేయాలని క్రైమ్ బ్రాంచ్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీబీ సీఐడీ)లను న్యాయస్థానం ఆదేశించింది. ప్రేమచంద్రన్, కన్నన్ రిటైర్డ్ కాగా, ఇప్పటికీ సర్వీసులో ఉన్న ఇన్‌స్పెక్టర్ అరుణాచలంను వెంటనే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులిచ్చింది.

అదనంగా కస్టోడియల్ హింసను కప్పిపుచ్చడానికి మెడికల్ రికార్డులను తారుమారు చేశారనే ఆరోపణలతో ప్రభుత్వ వైద్యులను కోర్టు తీవ్రంగా మందలించింది. పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ జయకుమార్, ఆస్పత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలతపై తమ నివేదికలలో గాయాల వివరాలను దాచినందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇక కేసు విషయానికొస్తే, 2019లో 17ఏళ్ల ముత్తు కార్తీక్ అనే యువకుడిని ఓ క్రిమినల్ కేసులో విచారణ కోసం ఎస్ఎస్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తీసుకెళ్లారు. విచారణ సమయంలో పోలీసులు నిందితుడిపై దారుణంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డాడు. అచేతనంగా పడిపోవడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. తమ కుమారుడిని పోలీసులే చంపేశారు, తనకు న్యాయం చేయాలని కోరుతూ మృతుడి తల్లి జయ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సీబీసీఐడీ దర్యాప్తుకు ఆదేశించింది. సీబీసీఐడీ దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేయడం, దానిపై సుదీర్ఘ విచారణ అనంతరం నలుగురు పోలీసులకు 11ఏళ్ల జైలు శిక్ష విధించింది.

## లడఖ్‌లో ఘర్షణలు.. వాంగ్‌చుక్ అరెస్ట్



**లేహ్, సెప్టెంబరు 26:** లడఖ్‌కు రాష్ట్ర సాధన కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌కు హోదా ఇవ్వాలనే డిమాండ్‌తో బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమం ఘర్షణలకు దారితీసింది. ఈ ఘర్షణలకు వాంగ్‌చుక్ రెచ్చగొట్టే ప్రకటనలే కారణమని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలోనే వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం లడఖ్‌లో జరిగిన హింసాకాండలో నలుగురు మృతిచెందగా, భద్రతా సిబ్బందితో సహా 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. విదేశీ సహకారం (నియంత్రణ) చట్టం (ఎస్‌సీఆర్ఏ) 2010 కింద విదేశాల నుండి స్వీకరించడానికి వాంగ్‌చుక్ లాభాపేక్షలేని స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్ రిజిస్ట్రేషన్‌ను హోంమంత్రిత్వ శాఖ రద్దు చేసిన మరుసటి వాంగ్‌చుక్ అరెస్టు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాంగ్‌చుక్ మీడియాతో మాట్లాడుతూ 'తన సంస్థ లాభాపేక్షలేనిది, విదేశీ విరాళాలను స్వీకరించలేదు. యూఎన్, స్విస్, ఇటాలియన్ సంస్థలతో వ్యాపార లావాదేవీలు నిర్వహించింది. అన్ని పన్నులు చెల్లించింది' అని వివరించారు.

## ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీకి షాక్

ఆట

### స్క్వాడ్‌లో బిగ్ స్టార్స్‌కు ప్లేస్ మిస్

### సెలక్టర్ల ప్లాన్ ఛేంజ్



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఆస్ట్రేలియాతో ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వన్డే సిరీస్ కోసం ఇండియా జట్టును ప్రకటించారు. ఈ జట్టు ఎంపికలో బిసిసిఐ సెలక్టర్లు అనూహ్య మార్పులు చేశారు. రోహిత్, కోహ్లీ పేర్లు జట్టులోలేవు. యువఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఈ ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మకూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడనున్నాడు. ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది. కాగా సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు రోహిత్, కోహ్లీ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని భావిస్తూ అందుకు సిద్ధమవుతున్న తరుణంలో సెలక్టర్లు తీసుకున్న నిర్ణయం పెద్ద షాక్‌కు గురి చేసింది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు తలపడే టీమిండియా స్క్వాడ్‌లో వీరిద్దరికి చోటు కల్పించకుండా అనూహ్యంగా సెలక్టర్లు తమ ప్లాన్‌ను మార్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే వారిద్దరిని భారత్ జట్టుకు దూరంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. బిసిసిఐ ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బిసిసిఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది. మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ సిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్ ఉండగా, రెండు, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్‌కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ ఉన్నారు.

## మహిళల వన్‌డేలో ఇండియా విక్టరీ

### న్యూజిలాండ్‌పై 4 వికెట్లు తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ వార్మప్ మ్యాచ్‌లో షఫాలీ వర్మ, మమత మడివాలా అర్ధ సెంచరీల కారణంగా ఇండియా జట్టు న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ 2లో జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఇండియా లక్ష్యాన్ని డిఎల్ఎస్ పద్ధతి ప్రకారం 40 ఓవర్లలో 224 పరుగులకు సవరించారు. 2000 తర్వాత తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ గెలవాలనే లక్ష్యంతో ఉన్న వైట్ ఫెర్న్స్ జట్టును ఆతిథ్య ఇండియా మూడు బంతుల్లోనే ఓడించి లక్ష్యాన్ని చేరుకుంది. షఫాలి 49 బంతుల్లో 11 బౌండరీలు, ఒక సిక్సర్ తో 70 పరుగులు చేసింది. కానీ వృందా దినేష్, ధారా గుజ్జర్, తేజల్ హసబ్నిస్ తదితరులు త్వరితగతిన వెనుదిరగడంతో, ఇండియా 6 వికెట్లు కోల్పోయి 121 పరుగులతో ప్రమాదకర స్థితిని ఎదుర్కొంది. వికెట్ కీపర్‌బ్యాటర్ మమత 60 బంతుల్లో 56 నాటౌట్ పరుగులు చేసి, ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో అజేయంగా నిలిచింది. ఆల్ రౌండర్ మిన్ను మణి ఆమెకు మద్దతుగా 53 బంతుల్లో 39 పరుగులు చేసి, మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 6 వికెట్లు నష్టానికి 226 పరుగులు చేసి విజయం సాధించింది. ఇక న్యూజిలాండ్ జట్టు సుజీ బేట్, జార్జియా ప్లిమ్మర్ ఔట్ కావడం, కెప్టెన్ సోఫీ డివైన్ (34) మరియు మాడీ గ్రీన్ (30) ప్రతిఘటించినప్పటికీ, భారత బౌలర్ల ధాటికి 5 వికెట్లు కోల్పోయి 85 పరుగుల వద్ద న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే అవుట్ అయ్యే పరిస్థితి ఎదురైంది. ఇసాబెల్లా 100 బంతుల్లో 15 ఫోర్లు మరియు ఒక సిక్సర్‌తో 101 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు చేసింది. దీంతో న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273/9 స్కోరు చేసింది. ఇండియా తరఫున పేసర్ సయాలి సత్ఘారే 3/45తో అత్యుత్తమ బౌలర్‌గా నిలవగా, మిన్ను, టైటాస్ సాధు, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, తనూజా కన్వర్, ప్రేమా రావత్ తలా ఒక వికెట్ తీశారు.

## జూనియర్ ప్రపంచ కప్‌లో జోనాథన్‌కు స్వర్ణం రష్మికకు రజతం



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్-2025, భారత్ టీనేజర్ జోనాథన్ స్వర్ణంతో అందరి దృష్టిని ఆకర్షించగా, భారత్‌కే చెందిన రష్మిక సహగల్ రష్మిక రజతం గెలుచుకుంది. జూనియర్ ప్రపంచ కప్‌లో రెండో రోజు శుక్రవారం భారత్‌కు చెందిన 16 ఏళ్ల జోనాథన్ గవిన్ ఆంటోనీపురుషుల 10 మీటర్లఎయిర్ పిస్టల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. 586-19+తో అర్హతలో అగ్రస్థానంలో నిలిచిన అతడు 10 సెకన్లలో 24 షాట్‌లలో 21 షాట్‌లుషూట్ చేసి 8.5 పాయింట్ల తేడాతో స్వర్ణం సాధించాడు. ఇటలీకి చెందిన లూకా అరిఘి 236.3 (572-21+)తో రజతం, స్పెయిన్‌కు చెందిన లూకాస్ సాంచెజ్ టోమ్ 215.1 (573-11+)తో కాంస్యం గెలుచుకున్నాడు. వ్యక్తిగత తటస్థ అథ్లెట్ వ్లాడిస్లావ్ మకరోవ్ (194.3), ఇగోర్ టుపిట్సిన్ (134.9) వరుసగా నాలుగు మరియు ఏడవ స్థానాల్లో నిలిచారు. కాగా మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో వ్యక్తిగత తటస్థ అథ్లెట్ ఎవెలినా షియానా 240.9 పాయింట్లతో స్వర్ణం సాధించింది. 573-17తో ఐదవ అర్హత సాధించిన భారత్‌కు చెందిన రష్మిక సహగల్ తీవ్రంగా పోరాడినప్పటికీ ఓడిపోయింది.

## ప్రైమ్‌సేవలపై ఫిర్యాదులకు దిగివచ్చిన అమెజాన్

బిజినెస్

### రూ.22,178 కోట్లు చెల్లించేందుకు అంగీకారం

**న్యూయార్క్, సెప్టెంబరు 26:** ప్రపంచంలోనే అతిపెద్ద ఈకామర్స్ సంస్థ. తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ సేవలపై అమెరికా ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్టీసీ) ఆరోపణలను పరిష్కరించడానికి ఏకంగా రూ.22,178 కోట్లు చెల్లించడానికి అంగీకరించింది. ఈ సెటిల్‌మెంట్‌లో ఒక బిలియన్ డాలర్లు జరిమానాగా, 1.5 బిలియన్ డాలర్లు కస్టమర్లకు రీఫండ్‌ల రూపంలో చెల్లించబడుతుంది. కస్టమర్లను తప్పుదారి పట్టించే విధంగా ప్రైమ్ సబ్‌స్క్రి ప్షన్‌లలో చేర్చడం, ఆ తర్వాత వాటిని రద్దు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని అనేక మంది ఎఫ్టీసీకి ఫిర్యాదు చేశారు. ఎఫ్టీసీ యాంటీట్రస్ట్, కన్స్యూమర్ ప్రొటెక్షన్‌ను పర్యవేక్షించే సంస్థ. ఆ క్రమంలో 2023లో అమెజాన్, దాని ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లపై కేసు దాఖలు చేసింది. అమెజాన్ తన కస్టమర్లను 2010లో ఆన్‌లైన్ షాపర్ల రక్షణ కోసం రూపొందించిన చట్టాన్ని ఉల్లంఘించే విధంగా ప్రవర్తించిందని ఎఫ్‌టిసి ఆరోపించింది. ఎఫ్‌టిసి ప్రకారం లక్షలాది కస్టమర్లు తెలియకుండానే ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లో చేరారు. దీంతోపాటు ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియ అమె జాన్‌లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో కస్టమర్లను రద్దు చేయకుండా నిరోధించేలా, తప్పుదారి పట్టించేలా రూపొందించబడిందని ఎఫ్‌టిసి ఆరో పించింది. ఇది కస్టమర్లను గందరగోళానికి గురిచేస్తుందని తెలిపింది. దీనిపై అమెజాన్ సెటిల్ చేసుకునేందుకు సిద్ధం కాగా, దీనిని ఎఫ్‌టిసి చారిత్రాత్మకంగా అభివర్ణించింది. ఇది 10 సంవత్సరాల పాటు అమల్లో ఉంటుం దని తెలిపింది. దీంతోపాటు అమెజాన్‌కు చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు, నీల్ లిండ్‌సే, మీల్ ఘనీ, ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లకు సంబంధించి మోసపూరిత పద్ధతుల్లో పాల్గొన కుండా నిషేధించబడ్డారు. మూడో ఎగ్జిక్యూటివ్ రస్సెల్ గ్రాండినెట్టి ఈ కేసు నుంచి తప్పించబడ్డారు. దీనిపై అమెజాన్ ప్రతినిధి మార్క్ బ్లాఫ్కిన్ స్పందించారు. అమెజాన్, మా ఎగ్జి క్యూటివ్‌లు ఎల్లప్పుడూ చట్టాన్ని అనుసరించా రని తెలిపారు. కానీ ఈ సెటిల్‌మెంట్ మేము ముందుకు సాగడానికి, కస్టమర్లకు మరింత సేవలు అందించేందుకు అవకాశం ఇస్తుందని తెలిపింది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ధర అమెరికాలో సంవత్సరానికి 139డాలర్లు లేదా నెలకు 15 డాలర్లు. ఈ సెటిల్‌మెంట్‌లో భాగంగా, అమెజాన్ కస్టమర్లకు గరిష్టంగా 51 డాలర్ల వరకు రీఫండ్‌లు అందించబడతాయి. అమెజాన్ తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియను సులభతరం చేసేందుకు కూడా అంగీకరించింది.

### జిఎస్టీ తగ్గింపు తొలిరోజే

## రూ.11 లక్షలకోట్ల డిజిటల్ లావాదేవీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కేంద్రం జీఎస్టీ రేట్లను తగ్గించిన కొత్త రేట్లు ఈనెల 22 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో వినియోగదారుల్లో ఉత్సాహం రెట్టింపైంది. పలు వస్తువుల రేట్లు తగ్గడంతో పాటుగా నవరాత్రుల సందర్భంగా పలు సంస్థలు భారీ ఆఫర్లు ప్రకటించడంతో తొలి రోజు దేశంలో కొనుగోళ్లు భారీగా జరిగాయి. ఫలితంగా మూడున్నర దశాబ్దాల్లోనే లేనంతగా డిజిటల్ చెల్లింపులు ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో పెరిగాయి.



జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబరు 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదైనట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లావాదేవీల్లో అధికభాగం ఆర్‌టిజిఎస్ ద్వారా జరిగినవే కావడం గమనార్హం. ఆర్‌టిజిఎస్ ద్వారా రూ. 8.2 లక్షల కోట్లు, నెఫ్ట్ ద్వారా రూ. 1.6 లక్షల కోట్లు, యూపిఐ ద్వారా రూ. 82,477 కోట్ల చెల్లింపులు జరిగినట్లు ఆర్‌బిఐ గణాంకాలు వెల్లడించాయి. అంతేకాదు డెబిట్, క్రెడిట్ కార్డు చెల్లింపులు కూడా పెరిగాయి. క్రెడిట్ కార్డు చెల్లింపులు 6 రెట్లు పెరిగి రూ.10,411 కోట్లకు, డెబిట్ కార్డు చెల్లింపులు 4 రెట్లు అధికమై రూ.814 కోట్లకు చేరాయి. అంతకుముందు రోజు, అంటే సెప్టెంబరు 21న దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ చెల్లింపుల విలువ కేవలం రూ.1.1 లక్షల కోట్లుగా మాత్రమే ఉంది. అదే జీఎస్టీ రేట్లు తగ్గింపు అమల్లోకి వచ్చిన ఒక్క రోజులోనే డిజిటల్ లావాదేవీలు ఏకంగా 10 రెట్లు పెరగడం విశేషం. జీఎస్టీ రేట్లు తగ్గింపు తొలిరోజు కార్ల అమ్మకాలు భారీగా జరిగినట్లు మారుతీ, టాటా, హ్యుందాయ్ సంస్థలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక సెప్టెంబరు 23న కూడా రూ.11.19 లక్షల కోట్ల విలువైన డిజిటల్ చెల్లింపులు నమోదయ్యాయి.

## వారాంతంలోను తప్పని నష్టాలు

### సెన్సెక్స్, నిఫ్టీల్లో ఫార్మా సుంకాల ఎఫెక్ట్



**ముంబయి, సెప్టెంబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం నష్టాల సునామీ తప్పలేదు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, అమెరికా కొన్ని ఫార్మా దిగుమతులపై కొత్తగా సుంకాలు విధించడంతో ఇన్వె స్టర్లు అమ్మకాలు పెరిగాయి. ఫలితంగా సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 236.15 పాయింట్లు నష్టపోయి 24,654.70 వద్ద క్లోజ్ అయింది. ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్లు బలహీనంగానే ప్రారంభమయ్యాయి. గత సెషన్ ముగింపు 81,159.68తో పోలిస్తే,సెన్సెక్స్ 80,956.01 వద్ద మొదలైంది. ట్రేడింగ్ సాగేకొద్దీ అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో ఒక దశలో 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయింది. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తడంతో మార్కెట్ కోలుకోలేకపోయింది. ముఖ్యంగా అమెరికా నిర్ణయంతో ఫార్మా రంగం షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ ఫార్మా సూచీ ఏకంగా 470 పాయింట్లు (2.14%) కుదేలైంది. దీనితో పాటు ఐటీ రంగం కూడా భారీగా నష్టపోయింది. నిఫ్టీ ఐటీ సూచీ 846 పాయింట్లు పతనమైంది. అలాగే నిఫ్టీ బ్యాంక్ 1.07 శాతం, నిఫ్టీ ఆటో 1.02 శాతం, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 1 శాతం మేర నష్టపోయాయి. ఆసియా మార్కెట్ల పతనాన్ని ప్రతిబింబిస్తూ భారత మార్కెట్లోనూ నష్టాలఊచకోత జరిగిందని విశ్లేషకులు తెలిపారు. ఫార్మా రంగంపై కొత్త టారిఫ్‌ల దెబ్బకు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ తీవ్రంగా దెబ్బతింది. దీంతో ఫార్మా స్టాక్స్ భారీనష్టాల్లోకి జారుకున్నాయని వారు వివరించారు. ప్రపంచ అనిశ్చితినేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తు న్నారని వారు పేర్కొన్నారు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 2.05%, స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.26%చొప్పున భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఎల్అండ్ టీ, టాటా మోటార్స్ మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనేముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటాస్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి.

# నవరాత్రులలో అమ్మ అనుగ్రహం



**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** నవరాత్రులలో భక్తి శ్రద్ధలతో శ్రీ లలితాంభికా దేవిని పూజిచండం ద్వారా అమ్మ అనుగ్రహం లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి అశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజైన శుక్రవారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహా లక్ష్మి దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు, శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉదయం 6.30కి వేదపారాయణం, శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలింతాభికా దేవి, శ్రీ మహా లక్ష్మి దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిల ఉత్సవ మూర్తులకు అశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మాద్యాహ్నాం 1 గంట వరకు అశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మి నృసింహ హోమం, సర్వదేవతా సూక్త హోమం, శ్రీ బాల త్రిపురసుందరీ హోమం, ఆయుష్య హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమ గుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంభికా దేవికి శ్రీ మహా లక్ష్మి దేవి అలంకారం నిర్వహించి, ముత్యాల పందిరి వాహనంపై అశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని ముగ్గురమ్మలను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతీ ఏర్పాట్లను ఆలయ నిర్వహకులు పులిపాటి విజయ్ భరత్, విజయ్ గోకుల్, సింధూ, సౌమ్య, తదితరులు పర్యవేక్షించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# డి సిఎం పవన్ త్వరగా కోలుకోవాలి

## ఆకాంక్షించిన మంత్రి లోకేష్, ఒజి విజయోత్సవాలు అభిమానులతో జరుపుకోవాలి

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన గత నాలుగు రోజులుగా వైరల్ జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, ఖిఓజీఖి చిత్రం విజయం సాధించడంపైనా తన అభినందనలు తెలియజేశారు. పవన్ కల్యాణ్ త్వరగా శక్తిని పుంజుకుని, పూర్తి ఆరోగ్యవంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. “ఆంధ్రప్రదేశ్‌కు మీ సేవలను కొనసాగిస్తూ మాకు స్ఫూర్తినివ్వాలి. అలాగే, మీ అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి ఖిఓజీఖి సినిమా అద్భుత విజయాన్ని మీరు జరుపుకోవాలి“ అని లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ గా నటించిన హై ఓల్టేజ్ యాక్షన్ చిత్రం ఖిఓజీఖి సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రీమియర్స్ నుంచే హిట్ టాక్ సొంతం చేసుకుంది. రివ్యూలన్నీ పాజిటివ్ గా ఉండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆనందంతో పొంగిపోతున్నారు.

# సిరులనొసగే శ్రీమహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ

## - ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శించుకున్న 90వేల మంది భక్తులు - అన్ని క్యూలైన్లు ఉచితమే

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో శ్రీమహాలక్ష్మి దేవిగా శుక్రవారం భక్తులను కటాక్షించారు. సకల సంపదలనొసగే శ్రీమహాలక్ష్మి దేవి అలంకారం తో పాటు శుక్రవారం కావడంతో సాయంత్రం 5 గంటల వరకు సుమారు 90వేల మంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నట్లు ఇఒ ఏర్పాటు చేశారు. - కాణిపాకం దేవస్థానం నుండి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు: అమ్మల గన్నమ్మ దుర్గమ్మ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక స్వామివార్ల దేవస్థానం నుండి శుక్ర వారం



గవర్నర్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



అచ్చెన్నాయుడుకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

పట్టువస్త్రాలు అందాయి. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, శ్రీ కాణీ పాకం దేవస్థానం ఇఒ తెలి పారు. కలెక్టర్ .లక్ష్మీషా, కమీషనర్ .రామచంద్రమోహన్, .ఇఓ వికె .శీనా నాయక్ లు ఏర్పాట్లు ఎప్పటికపుడు పరిశీలిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు. వృద్దులకు, వికలాంగులకు బ్యాటరీ బండ్ల ద్వారా ఆలయానికి తీసుకొచ్చి శ్రీఅమ్మవారి దర శ్నన పెంచల కిషో ర్ తదితర బృందం పట్టువస్త్రాలను తీసుకుని శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి రాగా అక్కడ ఇఓ వికె శీనా నాయక్ వేదమంత్రపఠనాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిథికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి , ప్రసాదాలు, మెమెంటో, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- ఐదోరోజు 90,006 భక్తులకు దర్శనం: ఐదవరోజు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మంది భక్తులు దర్శించుకున్నట్లు 90,006 మంది భక్తులు దుర్గమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శించుకున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ వెల్లడించారు. 23,656 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు రు.28లక్షల 21,637 ల ఆదాయం వచ్చిందన్నారు. ఆలయంలో శుక్రవా

# ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలి

## వైద్య మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణం గా గత పదేళ్లుగా నీలోఫర్ ఆసుపత్రిలోని నిరుపయోగంగా ఉన్న ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించేలా చర్యలు తీసుకో వాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ధర్మశాల భవనాన్ని నిరుపయో గంగా ఉంచడంపై మంత్రి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలెజీలోని అనుబంద 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతంపై వైద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి వరసగా సమీ క్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలెజీకి అనుబంద కాలెజీ నిలోఫర్ అసుపత్రి లో ఓపి, ఐపి, రోగులకు అందిస్తున్న సేవలు, ఎక్విఫ్ మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. నీలోఫర్ ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న పరిస్థితిపై మంత్రి దామోదర రాజనర్సింహా చలించి పోయా రు. మానవత్వంతో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు.

అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితిపై ఆరాతీశారు. నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జిహెచ్ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న విషయాన్ని మంత్రి తెలుసుకున్నారు. అధికా రుల మధ్య సమన్వయం, నిరక్ష్యం కారణంగా గత పదేళ్ళుగా ధర్మశాల భవనాన్ని రోగుల సహా యకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి రాజనర్సింహా అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలని అధికారులను అదేశించారు. మంత్రి అధేశాల మెరకు రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ అధ్యక్షతన నిలోఫర్ అసుపత్రి డెవలప్‌మెంట్ సోసైటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి ఫణింద్ర రెడ్డి, డిఎంఈ డాక్టర్ నరేంద్ర, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అసుపత్రి సూపరిటెండేంట్ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అధికారులు ధర్మశాల భవనాన్ని (జీ ఫ్లస్ 3 భవనంలో 72 రూములు ఉన్నాయి) పరిశీలించారు. నిలోఫర్ అసుపత్రిలో వైద్య చికిత్స కోసం రోగుల సహాయకుల కోసం ధర్మశాల భవనాన్ని స్వాధీనం చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జిహెచ్ఎంసి అదేశించారు. ధర్మశాల భవనంలో గదులను రోగుల సహాయకులకు కేటాయించడం జరిగింది.

## నేటి అలంకరణ

# శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి



“ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్”

పూర్వం ఆలయంలో అమ్మవారికి వామాచార పద్ధతిలో బట్టలు సమర్పిస్తూ పూజలు జరిగేవట. ఆ కాలంలో ఆలయాన్ని సందర్శించిన శ్రీ శంకరాచార్యుల వారు వామాచార పద్ధతిని తొలగించి దక్షిణాచార పద్ధతిలో నిత్యం అమ్మవారికి పూజలు జరిగేలా ఏర్పాటుచేసి తన దివ్యశక్తితో ఆలయంలో శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు. శంకరాచార్యులవారి ఆదేశానుసారం ఆనాటి నుండి ఈనాటి వరకు అమ్మవారి అష్టోత్తరాలు కాకుండా శ్రీలలితా అష్టోత్తరశతనామ, సహస్రనామాలతోనే పూజలు జరుగుతున్నాయి. ఆ కారణంగానే దుర్గాదేవిని శ్రీలలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరిస్తారు. శ్రీమహాలక్ష్మీదేవి శ్రీసరస్వతీదేవి ఇరువైపులా నిల్చుని వింజామరలు వీస్తుండగా చిరునవ్వులు చిందిస్తూ చేతిలో చెరుకుగడను ధరించి శివుని వక్షస్థలం మీద ఆసీనురాలైన వరదాభయ మూర్తిగా ప్రకాశించే శ్రీలలితాత్రిపురసుందరీ దేవి త్రిపురాత్రయంలో రెండోశక్తి. దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలితత్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీపార్వతి, శ్రీలక్ష్మి, శ్రీసరస్వతుల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీలలితాత్రిపుర సుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్ఠాన దేవతగా లలితత్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమవైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరుపక్కల లక్ష్మీసరస్వతులను ఉంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వార్యాభీష్టాలను ఈ అమ్మవారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహారరూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు (ముత్తైదువలకు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**వస్త్రం:** గంధపు వర్ణం
**పుష్పాలు :** గులాబీలు, తెల్ల పద్మాలు
**నివేదన:** పాలు, పెరుగు, వెన్న, తేనె, బెల్లం, పండ్లు, పాలపొంగలి వంటి బాలబోగం (సారస్వత నైవేద్యం) గారెలు
**మంత్రం:** ‘ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః’ అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ మాంగల్యబలం కోరుతూ సువాసినిలు పూజ చేయ్యాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్



# సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలి

## వరద బాధితులకు నిత్యావసరాలు అందించడానికి నెస్లే, బోస్కోనెట్ ముందుకు రావడం హర్షణీయం

### పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలని పర్యావరణ మార్పులతో తలెత్తుతున్న ప్రకృతి వైపరీత్యాలకు అతితక్కువ ఆదాయ వర్గం ప్రజలు బాధితులుగా మారుతున్నారని వారిని ఆదుకోవడానికి నెస్లే, బోస్కోనెట్ వంటి సంస్థలు ముందుకు రావడం గొప్ప అంశమని పౌరసరఫరాలశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. ఎర్రమంజిల్‌లోని సివిల్‌సప్లయ్‌భవన్‌లో శుక్రవారం నెస్లే, బోస్కోనెట్ వరద ప్రాంతాల బాధితులకు రూపొందిచిన నిత్యావసరాల కిట్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించడంతోపాటు ఆయా జిల్లాల ప్రతినిధులకు స్టాక్‌ను లాంఛనంగా అందించారు. తెలంగాణలో వర్షా కాలంలో సంభవించిన వరదలతో తీవ్ర ఇబ్బందులు పడ్డవారికి నిత్యా వసరాలు సరఫరా చేసేందుకు నెస్లే, బోస్కోనెట్ కిట్ రూపొందించారని తెలిపారు. ఇటీవల వరదలతో ఇబ్బంది పడిన ములుగు, కొత్తగూడెం, ఆసిఫా బాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో సుమారు ఐదు వేల కిట్లు వరద బాధితులకు పంపిణీ చేయడానికి వారు కిట్స్ ఇచ్చారని తెలిపారు. ప్రతి నిత్యావసర సంచిలో 13 రకాల నిత్యావసరాలు ఉంటాయని ఆయన తెలిపారు. పదికిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పెసరపప్పు, కిలో శనిగ పప్పు, కిలో చెక్కర, కిలో ఉప్పు, లీటరు వంటనూనె, ధనియాలు, ఆవాలు, పసుపు, గరం మసాల, చింతపండు వంటి నిత్యావసరాలు వారికి ఇచ్చేలా దాతలు రూపొందించారని తెలిపారు. కామారెడ్డి జిల్లా అసిస్ట్ పోలీస్ కమి షనర్ చైతన్య బి, కామారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంచార్జీ ఫ్లడ్ రిలీఫ్ నర హరి, చర్ల సర్కిల్ ఇన్స్ పెక్టర్ రాజువర్మ, కొత్తగూడం సిఆర్‌పిఎఫ్ డిసి ప్రీత, నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రియాజ్ అలీ, కొమురం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, యాడ్లకోల్లెక్టర్, ములుగు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌కు కిట్లు అందజేశారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 102

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 102 దరఖాస్తులు అందాయి. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ సీఎం ప్రజావాణిపై భరోసాతో ప్రజాభవన్‌కు వచ్చి ప్రజలు తమ సమస్యలపై దంఖాస్తులు అందజేసారు. వర్షంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రజాభవన్ మెయిన్‌గేటు వద్ద నుంచి ప్రజావాణీ వరకు బ్యాటరీ వెహికిల్ లో సిబ్బంది తరలించారు.

శుక్రవారం అందిన అర్జీలలో పంచా యతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 34దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 21 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 26 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 01దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 20దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణా ళికా సంఘం వైస్‌చైర్మన్ జి. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# మోడల్ స్కూళ్ల టీచర్లకు 010 పద్దు కింద వేతనాలివ్వాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న టీచర్లకు 010 పద్దుకింత వేతనాలను ఇవ్వాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ సంఘాల జేఏసి డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిఎస్ఎం ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అధ్యక్ష్యతన తెలంగాణ మోడల్ స్కూళ్లలోని వివిధ సంఘాల రాష్ట్ర బాధ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఎస్‌టియు అధ్యక్షుడు యస్. విఠల్, ఎంఎస్‌యుటిఏ రాష్ట్ర అధ్యక్షులు టి అరవింద్‌ఘోష్, టిపిపియుఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేష్ గౌడ్, ఎంఎస్‌యుటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాజిద్, ఎంఎస్‌యుటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివప్రసాద్, ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతికుమర్,

సాత్విక్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్, జితేందర్, తిరుమలేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూళ్లలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్య ల పరిష్కారం కోసం తెలంగాణ మోడల్ స్కూల్ సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు చేసుకొని, స్టీరింగ్ కమిటి సభ్యులను నియామించుకున్నట్టు జేఏసి ప్రకటించింది. అనంతరం జేఏసి విధివిదానాలను ప్రకటించారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, నోషనల్ సర్వీస్, పెండింగ్ బకాయిల చెల్లింపు చేపట్టాలని తీర్మానం చేశారు. కారుణ్య నియ మాకాల అంశంపై కూడా చర్చించినట్టు జెఏసి నేతలు తెలిపారు.

# జల సంరక్షణతోనే జన సంరక్షణ: మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో ప్రత్యేకంగా అభినం దించారు. వర్షపు నీటి సంరక్షణలో దేశంలో కెల్లా తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక కావడం వెనక తెలం గాణ ప్రభుత్వ సంకల్పంతో పాటు, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది తోడ్పాటు ఎంతగానో ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. జల సంరక్షణతోనే జన సంరక్షణ సాధ్యమవుతుందని, జల సంరక్షణలో భాగమైన గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బందినీ అభినంది స్తున్నట్లు చెప్పారు. గురువారం కేంద్రం ప్రకటిం చిన జల సంచాయ్ జన భాగీదారీ 1.0 విభాగంలో తెలంగాణకు అగ్రస్థానం దక్కింది.

తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 5,20,362 వర్షపు నీటి సంరక్షణ పనులు పూర్తి అయ్యాయి. చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనుల్లో తెలంగాణ దేశంలో తొలి స్థానంలో నిలి చింది. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణ విజయవంతమైంది. అయితే 5 లక్షలకు పైగా వర్షపునీటి సంరక్షణ పనులను పూర్తి చేయడంలో పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరించింది. ఈ విజయానికి కారణమైన తెలం గాణ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని సచివాలయంలో మంత్రి ప్రత్యేకంగా అభినందించడంతో ఆ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# మద్యం షాపులకు రిజర్వేషన్ల కేటాయింపులు పూర్తి

## రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు..

## గౌడలకు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తంగా 2620 మద్యం షాపులకు రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేశారు. మద్యం దుకాణాల్లో గౌడలకు, ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రక్రియ అయా జిల్లా కలెక్టర్ల సమ క్షంలో డ్రా పద్దతిలో కేటాయింపులు జరిగాయి. కొత్త మద్యం దుకాణాలకు నోటీఫికేషన్ వెలువరించారు. అనం తరం రిజర్వేషన్ల ప్రక్రియ కూడ పూర్తి చేశారు. దరఖా స్తుల వేయడమే తరువాయిగా మిగిలింది. దరఖాస్తు దారులు రిజర్వేషన్లకు సంబంధించిన మద్యం షాపులకు మినహా మిగిలిన మద్యం షాపులకు ఎన్ని దరఖాస్తులైన చేసుకునే అవకాశం కల్పించారు. దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం ప్రారంభమైంది. అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆక్టోబరు 23న డ్రా పద్దతిలో మద్యం దుకాణాల యజమాను లను లాటరీ పద్దతిలో ఎంపిక చేయనున్నారు. దరఖాస్తుదారులు ప్రధానంగా మద్యం దుకా ణానికి దరఖాస్తుకు రూ.3 లక్షల డీడీ కాని, చలాన్ ద్వారా రుసుం చెల్లించాల్సి ఉంటంది. రిజర్వేషన్ల కోటా ఉన్న వారికి కూడ ఇదే పద్దతులు వర్తిసాయని ఎక్సైజ్ అధికా రులు తెలిపారు. దరఖాస్తుతోపాటు మూడు కలర్ పాస్‌పోర్టు ఫోటోలు, ఆధార్, పాన్‌కార్డుల జీరాక్స్ కాపీ లను జత పరుచాల్సి ఉందన్నారు. దరఖాస్తుల కోసం డీడీలను కాని చాలన్ల ద్వారా కాని ఆయ డీపీఓ పేరున తీయాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాల రిజర్వేషన్ల వివరాలు జిల్లాల వారిగా ఇలా ఉన్నాయి :ఆదిలాబాద్‌కు 40 వైన్‌షాపులు కేటాయించగా వాటిలో 1 గౌడ, ఎస్సీ 5, 9 ఎస్టీలకు కేటాయించారు. ఆసి ఫాబాద్‌లో 32 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 2, ఎస్సీ 4, ఎస్టీలకు 5, మంచిర్యాలలో 73 వైన్ షాప్‌లు కేటాయించగా వాటిలో 6 గౌడ, ఎస్సీకు 10, ఎస్టీలకు 6, నిర్మల్లో 47 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సిలకు 5, ఎస్టీలకు 1, హైదరాబాద్‌లో 82 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సీలకు 5, ఎస్టీలకు 1, సికిందరా బాద్‌లో 97 వైన్‌షాపులకు గాను 6 గౌడ, ఎస్సీలకు 7, ఎస్టీలకు 1, జగిత్యాలలో 71 ఉండగా వాటిలో గౌడకు 14, ఎస్సీలకు 8, ఎస్టీలకు ఎటువంటి రిజర్వేషన్ కల్పించ లేదు. అదేవిధంగా కరీంనగర్‌లో 94 వైన్‌షాపులకు 17 గౌడ, ఎస్సీలకు 9, పెద్దపల్లిలో 74 ఉండగా వాటిలో గౌడలకు 13, ఎస్సీకు 8, సిరిసిల్లలో 48 వైన్‌షాపులు ఉండగా వాటిలో 9 గౌడకు, ఎస్సీలకు 5, ఖమ్మంలో 116 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 18, ఎస్సీలకు 14. ఎస్టీలకు 8, కొత్తగూడెంలో 88 వైన్‌షాపులకు గాను 6 గౌడ, 7 ఎస్సీ, 44 ఎస్టీలకు, గద్వాల్లో 34 ఉండగా వాటిలో గౌడకు 5, ఎస్సీలకు 6, మహాబూబ్‌నగర్‌లో 90 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడ 14, ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, నాగర్‌కర్నూల్‌లో 67 వైన్ షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, వనపర్తిలో 36 వైన్‌షాపులు ఉండగా 4 గౌడ, ఎస్సీ 5, ఎస్టీ 1లకు మెదక్‌లో 49వైన్ షాపులు ఉండగా గౌడకు 9, ఎస్సీలకు 6, ఎస్టీలకు 1, రంగారెడ్డిలో 101 వైన్‌పాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 13, ఎస్టీలకు 2, సిద్దిపేటలో 93 వైన్‌పాపులు ఉండగా వాటిలో గౌడకు 16, ఎస్సీలకు 19, నల్గొండలో 154 వైన్‌షాపులు ఉండగా గౌడకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4, సూర్యపేటలో 93 వైన్‌పులు ఉండగా వాటిలో గౌడ 27, ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, భువనగిరిలో 82 వైన్‌షాపులు ఉండగా వాటిలో 21 గౌడ, 7 ఎస్సీ, ఎస్టీలకు 1, కామారెడ్డిలో 49 వైన్‌షాపులు ఉండగా వాటిలో 7 గౌడ, 5 ఎస్సీ, 2 ఎస్టీ, నిజామాబాద్‌లో 102 వైన్‌షాపులకు గాను 11 గౌడ, 11 ఎస్సీ, 2 ఎస్టీ, మల్కాజిగిరిలో 88 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 12, ఎస్సీలకు 7, ఎస్టీలకు 1, మేడ్చెల్‌ల్లో 118 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 11, ఎస్సీకి 5 ఎస్టీకి 1, సరూర్‌నగర్‌లో 138 వైన్‌షాపులు ఉన్నాయి.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**ape-Procurement Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of Various types of MCCBs through ape-Procurement. For further details please visit **www.apeprocurement.gov.in**.

**GeM Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of 63 kVA & 25 kVA DTRs through GeM Portal. For further details please visit **https://gem.gov.in/ Phone No.: 0891-2582302, 303, Email: cgm_pmm@apeasternpower.com**

Advt-92 Sd/- Chief General Manager /P&MM (FAC)




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.